# పోలింగ్ సిబ్బందికి నేడు, రేపు మొదటి శిక్షణా తరగతులు



జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

2లో...


కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 30, అక్టోబర్ 2023 — 16 పేజీలు





# ఎన్నికల వేళ చేరికల గోల

2 లో..

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల అసెంబ్లీ ఎన్నికలు జరిగే నేటి తరుణంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో ఫిరాయింపులు, చేరికల జోరు కొనసాగుతుంది. ఈ రెండు పార్టీలు హోరా హోరీగా ఇతర పార్టీలకు చెందిన వారిని, తటస్తులను కొత్తగా తమ పార్టీలో చేర్చుకొని ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే పోటీ రాజకీయాలు గత కొన్ని రోజులుగా జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నాయి. దీంతో నియోజకవర్గ రాజకీయాలు బాగా వేడెక్కాయి.

2 లో..



# తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే



2లో...

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ బీసీ వర్గాల ప్రజలను దారుణంగా అవమానించారిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్ ధ్వజమెత్తారు. ఆదివారం కరీంనగర్‌లో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన బండి సంజయ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి రాగానే బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించిన తరువాతే కేటీఆర్ బీసీ కులం కంటే గుణం ముఖ్యమనే మాటలు గుర్తుకొచ్చాయా అంటూ మండిపడ్డారు.

**బీసీలను అవమానించిన కేటీఆర్**

**కరీంనగర్‌లో పోటీ చేస్తానని చేసిన ప్రగల్భాలేమైనయ్?**

**బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కై బీజేపీ గ్రాఫ్‌ను తగ్గించే కుట్ర**

**ఎంపీ బండి సంజయ్ కుమార్**



# సహకార సంఘంలో నిధులు గోల్‌మాల్

## గోదాం కొనుగోళ్లలో లక్షల్లో చేతివాటం

## రైతుల సొమ్ము పాలకవర్గం పాలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :** రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి సబ్సిడీలో విత్తనాలు అందించి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నది ప్రభుత్వం లక్ష్యం. కాని రైతుల భాగస్వామ్యంతో నడిచే సహకార సంఘాలను లాభాల బాటలో నడిపించే పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయవలసి ఉన్నా ఎలిగేడు సహకార సంఘంలో పాలకవర్గ సహకార సంఘం సొంత నిధులని స్వాహా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# 3,500 బిఎస్‌సి నర్సింగ్ సీట్లు ఖాళీ

## కఠిన నిబంధనలతో దక్కని సీట్లు

## పక్క రాష్ట్రాల్లో అర్హతల సడలింపు

## విద్యార్థులకు శాపంగా మారిన నిబంధనలు



2 లో..

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సుమారు 102 నర్సింగ్ కళాశాలల బిఎస్‌సి (నర్సింగ్) విద్యను అందిస్తున్నాయి. కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ పరిధిలోని కళాశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు 6,500 వరకు ఉన్నాయి.

# సహకార సంఘంలో నిధులు గోల్‌మాల్





మొదటి పేజి తురువాయి..

సహకార సంఘంలో సంఘం సొంత నిధులు పక్కదాని పట్టించేందుకు తెరలేపారని గుసగుసలు వినబడుతున్నాయి. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలన్న ఆలోచనతో గ్రామాల్లో గోదాం కొనుగోళ్లలో లక్షల రూపాయలు బ్యాంకు స్వంత నిధులు గోల్‌మాల్ అయ్యాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సాపూర్ గ్రామంలోని గోదాం కోసం మల్యాల శ్రీనివాస్ సన్నాఫ్ వైకుంఠం అనే వ్యక్తి నుండి 9 లక్షల బ్యాంకు సొంత నిధులతో పాత ఇల్లును కొనుగోలు చేసి ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ భార్య పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారు. సహకార సంఘం నిబంధనల ప్రకారం చైర్మన్ బంధువుల పేరుతో ఉంటే సంఘానికి కొనుగోలు చేయరాదని నిబంధనలు ఉండడంతో చైర్మన్ ప్లాన్ ప్రకారం నర్సాపూర్ గ్రామానికి చెందిన తన అనుచరుడు రాపోలు శ్రీనివాస్ అనే వ్యక్తి ఇదే ఇల్లును 15 లక్షల 50 వేలకు బ్యాంకుకు అమ్మినట్లు సహకార సంఘం మినిట్ బుక్ లో తీర్మానం తీసుకొని అడ్వాన్స్‌గా 14 లక్షల 50వేల రూపాయల డ్రా చేసి తీసుకున్నారు. ఇల్లు అమ్మిన వ్యక్తికి 9 లక్షలు ఇచ్చి రాపోలు శ్రీనివాస్‌ను తెరమీదకి తెచ్చి 15 లక్షల 50 వేలకు బ్యాంకు కొనుగోలు చేసినట్లు పాలకవర్గానికి చెప్పకుండానే 6 లక్షల 50 వేలు వాడుకున్నారని వాదనలు వినబడుతున్నాయి. ఇదే మండలంలోని చెందిన శివపెల్లి గ్రామంలో పాత ఇల్లును కాసిం అనే వ్యక్తి నుండి 5 లక్షల 8 వేలకు కొనుగోలు చేసి కాశీ మీద రిజిస్ట్రేషన్ లేదని ఇదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి కొంత డబ్బు ఇచ్చి పంచాయతీలు చేసి పంచాయతీ దారులకు కొంత దారులకు కొంత డబ్బు ముట్టజెప్పి 10 లక్షలతో కొనుగోలు చేసినట్లు బ్యాంకు సొంత నిధులు డ్రా చేసుకున్నారు. శివపల్లిలోని గోదాము పాత ఇల్లు రిపేర్ కోసమని 21 లక్షలతో పాలకవర్గం తీర్మానం తీర్మానం చేసుకొని అధికారులతో మంజూరు చేసుకుని అధికారులతో మంజూరు చేసుకుని 21 లక్షల హెచ్చించి పునర్నిర్మించారు. 31 లక్షలతో కొత్త బిల్డింగ్ కడతామని పాత ఇల్లుకు ఇరవై ఒక్క లక్షల వెచ్చించడం విడ్డూరంగా ఉందని పాలక రైతు సభ్యులు ఆరోపిస్తున్నారు. 21 లక్షలు ఎంబి రికార్డ్ చేసుకోవడం నర్సాపూర్ గోదాం కొనుగోలులో జరిగిన 6 లక్షల 50 వేలు ఏం చేశాడు. పాలకవర్గానికి చెప్పాలని కొందరు డైరెక్టర్లు నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రైతులకు సేవ చేస్తామని వారికి అండగా ఉంటామని బ్యాంకును లాభాల బాటల్లో నడిపిస్తామని ప్రగల్బాలు పలికే పాలకవర్గం రైతుల కోసం ఖర్చు చేయవలసిన బ్యాంకు సొంత నిధులు గోల్మాల్ ఆవుతుంటే పాలకవర్గం మౌనంగా ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సహకార సంఘం నిధులు పర్యవేక్షించవలసిన సహకార సంఘం అధికారులు అలవాటు పడి పాలకవర్గం తీర్మానమే తుది నిర్ణయం అనే సాకుతో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో విఫలం చెందారని సహకార సంఘం సభ్యులు ఆరోపిస్తున్నారు. అధికారులు విచారణ చేస్తే సహకార సంఘంలో ఇంకా ఎన్ని అక్రమాలు బయటపడతయో వేచి చూడవలసిందే. ఈ విషయమై జిల్లా సహకార అధికారిని శ్రీమాలను వివరణ కోరగా నిధుల అవకతవకలపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# 3500 బిఎస్‌సి నర్సింగ్ సీట్లు ఖాళీ

మొదటి పేజి తురువాయి..

ఈ ఏడాది కేవలం 3000 సీట్లు మాత్రమే భర్తీ కాగా మిగిలిన 3500 సీట్లు రెండు సార్లు వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించిన తరువాత కూడా ఖాళీగా ఉన్నాయి. మొదటి వెబ్ కౌన్సిలింగ్ అక్టోబర్ 1 నుండి 04 వరకు జరగగా రెండవ కౌన్సిలింగ్ 14 నుండి 17 వరకు నిర్వహించారు.ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ బిఎస్‌సి (నర్సింగ్)అడ్మిషన్స్ కొరకు చివరి తేదీ 31.10.2023 అని సర్క్యులర్ జారీ చేసింది. అడ్మిషన్స్ యొక్క తేదీలను పొడగించమని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఇంటర్ బైపీసీ కోర్సులో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ బిఎస్‌సి (నర్సింగ్) ప్రవేశాలు నిర్వహిస్తోంది. ఈ సంవత్సరం కాళోజి నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ అడ్మిషన్ ప్రకియను మార్చి కన్వీనర్ కోటా సీట్లకు 63000 వరకు ఎంసెట్ ర్యాంకును మరియు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు ర్యాంకును ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ మార్గదర్శకాల ప్రకారం ప్రవేశపెట్టింది. బిఎస్‌సి (నర్సింగ్) కోర్సును ఎంచుకునే విద్యార్థులు మారుమూల గిరిజన ప్రాంతాలకు చెందినవారని మరియు ఎంసెట్ కోచింగ్‌లో తగిన వనరులు మరియు సమాచారం లేకపోవడం వలన మన రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు పైన ర్యాంకు సాధించలేక ఎంపిక కాలేకపోయారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, మరియు అనేక రాష్ట్రాలు అడ్మిషన్ ప్రవేశ అర్హతలను సడలించాయి. ర్యాంక్ ఆధారంగా లేకుండా ఎంసెట్, నీట్ పరీక్షలలో అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి బిఎస్‌సి (నర్సింగ్) కోర్సు చేయుటకు అవకాశం కల్పించిన విద్యార్థులకు సహకారం అందించారు. కావున మనరాష్ట్రంలో కూడా బిఎస్‌సి నర్సింగ్ అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని తెలంగాణ ప్రభుత్వంను, మరియు కాళోజి నారాయణ యూనివర్శిటీని మన రాష్ట్రంలోని గిరిజన విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు. తమ యొక్క విద్యా సంవత్సరంను రక్షించాలని పేద, గిరిజన విద్యార్థుల భవిశష్యత్ కాపాడాలని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పోలింగ్ సిబ్బందికి నేడు, రేపు మొదటి శిక్షణా తరగతులు





మొదటి పేజి తురువాయి..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల నిర్వహణకు అవసరమైన పోలింగ్ సిబ్బందికి నేడు, రేపు (ఈనెల 30,31 తేదీలలో) మొదటి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న పోలింగ్ సిబ్బందికి సోమ, మంగళవారంలలో జగిత్యాలలోని ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మపురిలోని ఎస్‌టి బాలుర వసతి గృహం,కోరుట్లలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతులు ఆయా శిక్షకులతో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి శిక్షణలు ఆయా సిబ్బందికి ఉదయం,మద్యాహ్నం సమయాల్లో అందించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు నియమించబడిన సిబ్బంది తప్పనిసరిగా శిక్షణ తరగతులను హాజరు కావాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

మొదటి పేజి తురువాయి..



గుణమే ముఖ్యమనే కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీలో ఎంతమంది గుణవంతులకు టిక్కెట్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రజలతోపాటు పేదలంతా ఈ అంశాన్ని సిరయస్‌గా తీసుకోవాలని అన్నారు. కొడుకు చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పిన తరువాత ఆయా వర్గాల ప్రజలను ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. ఈసారి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాషాయ జెండగా ఎగరబోతుందని, ఒక్క కరీంనగర్‌లోనే కాదు, తెలంగాణలో సైతం బీజేపీ ప్రభుత్వం ఏర్పడబోతుందని, అందుకే దేశంలో ఎక్కడా ఏ పార్టీ ప్రకటించని విధంగా బీజేపీ నాయకత్వం బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిందని అన్నారు. పేదలంతా బీజేపీ పక్షాన ఉన్నారని, ముస్లింలోని మేధావులు సైతం బీజేపీ పక్షాన ఉన్నారని తెలిసి బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుమ్మక్కై బీజేపీ గ్రాఫ్‌ను తగ్గించే కుట్రలు చేస్తున్నాయని అన్నారు. ఎంఐఎం పార్టీ నాయకులు కరీంనగర్‌లో పోటీ చేస్తామని ప్రగల్భాలు పలికారు కదా, మరి ఎందుకు పోటీ చేయడం లేదు అని అన్నారు. పెద్ద ఎత్తున ఎంఐఎం నాయకులకు బీఆర్ఎస్ డబ్బు సంచులు ముట్టాయని, ఇంకా ఎక్కువ పైసలిస్తే మరిన్ని వలసలు కలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డౌన్ ఫాల్ అయ్యిందని, ఆ పార్టీకి ఉప ఎన్నికల్లో డిపాజిట్లే రాలేదని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. దీనిని బట్టి ప్రజలు ఆలోచించాలని, బీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయామా, కాదా, తెలంగాణలో కాంగ్రెస్ భవిష్యత్తు కేసీఆర్ చేతిలో ఉందన్నారు. కేసీఆర్ పంజరంలో కాంగ్రెస్ బందీగా మారిందని అన్నారు.

# ఎన్నికల వేళ చేరికల గోల

మొదటి పేజీ తరువాయి

వాస్తవంగా పార్టీ మారుతున్నవారు తమ పార్టీలో నియంతృత్వం ఎక్కువైంది. తమను పట్టించుకోవడం లేదు అని ప్రకటనలు ఇస్తున్నా పార్టీల మార్పు వెనుక పెద్ద మొత్తంలో ముడుపులు, అభివృద్ధి నిధులు ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో నియోజకవర్గంలో ఎవరు ఏ పార్టీలో ఉంటారో ఎప్పుడు ఎవరు పార్టీ మారతారో అనే టెన్షన్ రెండు పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులలో ఉంది. ఇక్కడ ఎవరికి వారు ఎదుటి పార్టీని చీల్చి బలహీనపరిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో తేలిగ్గా గెలవడం జరుగుతుందని భావిస్తూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారు. ఇందులో అధికార పార్టీ స్థానిక ఎమ్మెల్యేగా ఒకరుంటే మరొకరు ఎంపిగా పదవులు ఉండటంతో ఇరువురు నేతలు తమ పార్టీలోకి వస్తే నిధులు, కొంత రొక్కం ఇస్తామంటూ ఆశచూపుతూ వారిని తమ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు నియోజకవర్గంలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఒకప్పుడు ఉన్న రాజకీయ విలువలు ఇప్పుడు లేవని, ప్రస్తుత రాజకీయాల్లో డబ్బు, పలుకుబడి, మద్యం వంటివి ఎక్కువ ప్రభావాన్ని చూపెడుతున్నాయని నాటితరం సీనియర్ నేతలు ప్రస్తుత రాజకీయాల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంపిణీ జరిగే పరిస్థితి ఇక్కడ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. అక్రమ మద్యం, డబ్బు పంపిణీ, సరఫరా జరగకుండా చెక్‌పోస్ట్‌లు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల, పోలీస్ అధికారులు చెపుతున్నా అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయి.

# జడ్పీటీసీలు రహస్య సమావేశం?

**జడ్పీ చైర్మన్ పై అవిశ్వసానికి మంతనాలు**

**హాజరుకాని కొందరు జడ్పీటీసీలు**

**బిఆర్ఎస్ లో కొందరు ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు అసంతృప్తి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో కొందరు జడ్పీటీసీలు జడ్పీచైర్మన్, జడ్పీ వైస్ చైర్మన్ పై అవిశ్వసం పెట్టాలని సమావేశం ఏర్పాటు చేసినట్లు సమాచారం. అసెంబ్లి ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో జిల్లా జడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచులు, కౌన్సిలర్లు కొందరు అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. కొందరి బిఆర్ఎస్ నాయకుల మద్య వీరి మద్య కొంత ఘర్షణ వాతావారణం నెలకోని ఉండడం తోనే అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. కొందరు పార్టీ మారే అలోచనలో ఉన్నట్లు గుసగుసలు విని పిస్తున్నాయి.కొందరు ప్రజా ప్రతినిధులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ప్రచారానికి వెళ్లడంలేదని కొందరు మొక్కుబడిగా వెల్లుచున్నట్లు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైన నాలుగు, ఐదు రోజులలో బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తిగా ఉన్న ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు వారి నిర్ణయాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయని పలువురు పెర్కొంటున్నారు.

# బీఆర్ఎస్,కాంగ్రెస్ దొందు,దొందే

### మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



బీఆర్ఎస్ ,కాంగ్రెస్ దొందు,దొందే అని మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరేపల్లి మోహన్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని మొగిలిపాలెం,పర్లపల్లి, నల్లగొండ, మక్తపల్లి, బాలయ్యపల్లి, నుసన్తాలావూర్, కొత్తపల్లి,ఇందిరానగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మక్తపల్లిలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరేపల్లి మోహన్ మాట్లాడుతూ పదేళ్ళుగా అదికారంలో ఉంటూ గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. రామకృష్ణ కాలనీలో 100 ఎకరాల భూములను అమ్మడం దారుణమని పేర్కొన్నారు. ఎకరానికి 2లక్షల చొప్పున పేద ఎస్సీ,బీసీ రైతుల నుండి సేకరించి అట్టి భూములను కోట్లాది రూపాయలకు విక్రయించి పేదల నోట్లో మట్టికొట్టినట్లయిందని అన్నారు.రాజీవ్ స్వగృహ పేరుతో సేకరించిన భూముల్లో ఏదైనా ప్రయోజనార్ధకమైన నిర్మాణం చేపట్టి ఉండాల్సి ఉందని అన్నారు.ఇట్టి భూముల్లో మెడికల్ కళాశాల ను ఏర్పాటు చేయాలని బీజేపి డిమాండ్ చేసినప్పటికి స్దానిక ఎమ్మెల్యే ప్రభుత్వానికి సరైన నివేదిక ఇవ్వలేదని ఆరోపించారు.బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటేనని ఇందుకు గత చరిత్రే నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆనాటి టీఆర్ఎస్ లోకి వెళ్ళినప్పటికీ పీసీసీ హోదలోని రేవంత్ రెడ్డి ఎందుకు స్పందించలేదని అన్నారు.ఎప్పటికైనా బీఆర్ఎస్, కాంగ్రెస్ లుఒక్కటేనని అన్నారు. సినీమాల్లో నటించే వారిని,వైద్యం వ్యాపారం చేసే వారిని ఎవ్వరు నమ్మటంలేదని ,ప్రజల మద్య ఉండే నాయకుడు ఆరేపల్లి మోహన్ గారిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతున్నారు. సీపీఐ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు100 మంది బీజేపీలో చేరినట్లు మండల అద్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారీ తెలిపారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి, పబ్బతిరుపతి, మార్కహరీష్ గౌడ్,బూట్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించండి



### - జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం

రుద్రంగి, ప్రభాత వార్త:

వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం లు కోరారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో నాయకులతో కలిసి జడ్పిటిసి గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం లు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.... ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు రుద్రంగి మండల కేంద్రంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావు గడపగడపకు వెళ్ళి ప్రచారం నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగం మహేష్, దయ్యాల కమలాకర్, చెప్యాల గణేష్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, దయ్యాల నారాయణ, సింగారపు బాబులతో పాటు

## జోరుగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరికలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు ఆదివారం మానకొండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో ముదిరాజ్ మత్స్యసహకార సంఘం సభ్యులు, మహిళలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసవయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రంలో మానకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు పోలు రాము పిలుపునిచ్చారు.తిమ్మాపూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల వలన కలిగే లాభాలను ఆయన వివరించారు.పేదల పక్షపాతి కాంగ్రెస్ పార్టీఅని ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్దిని భారీ మోజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అద్యక్షులు నగునూరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గొంకిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పన్నెండు రోజులు పన్నెండు సంవత్సరాలు గడిచింది

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఆదివారం రాత్రి రాయికల్ పట్టణ మాజీ అధ్యక్షుడు మ్యాకల రమేష్,కౌన్సిలర్ అనురాధ తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా,పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవిత కండువా కల్పిత మాయ మాటల్లో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నామని అన్నారు.బిఆర్ఎస్‌లో చేరి పన్నెండు రోజులు పన్నెండు సంవత్సరాలుగా గడిచిందన్నారు.ఆది నుండి కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి ప్రజలు సేవలందిస్తున్నాం.మనసు చంపుకొని,బిఆర్ఎస్ పార్టీలో ఉండలేక,తిరిగి మా కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి చేరినం.జీవన్‌రెడ్డి మమ్మల్ని క్షమించి,పార్టీలోకి మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నాం.రాబోయే ఎన్నికల్లో జీవన్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు అన్నారు.కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి,కటుకం రాజేశం, కటుకం దిలీప్, శాకీర్,ఖలీల్, మసూద్, ఎద్దం డి.దివాకర్‌రెడఇవ్ద,పాశం భూమయ్య,కడుకంట్ల నరేష్,బత్తిని నాగరాజు,బతిని భూమయ్య,మొర నరేంధర్ పాల్గొన్నారు.






## ప్రభుత్వ భూమి కోసం రెండు వర్గాల మధ్య ఘర్షణ

### కార్యదర్శి నారాయణను కారుతో ఢీకొట్టిన సత్యనారాయణ

కథలాపూర్, ప్రభాతవార్త



ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ గ్రామస్థులు, అది తమకు కేటాయించిన భూమియంటూ మండల కేంద్రంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. మండల కేంద్రంలోని 15గుంటల ప్రభుత్వ భూమిలో మున్నూరు కాపు సంఘ నాయకులు నిర్మించిన సంఘ భవనాన్ని కథలాపూర్ గ్రామస్తులు అధికారుల సమక్షంలో కూల్చివేశారు. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు గ్రామస్తులందరూ ఏకమై అక్రమంగా నిర్మించిన గ్రామస్థులంతా ఏకమై అక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని ప్రయత్నించగా, పోలీసుల సూచన మేరకు రెవెన్యూ అధికారులు, కార్యదర్శి నారాయణ సమక్షంలో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. అనంతరం ప్రభుత్వ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని గ్రామస్తులాంతా ర్యాలీ నిర్వహించి రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. గ్రామస్తులు ఆందోళన నిర్వహిస్తుండగా అక్కడికి చేరుకున్న పోలీసులు వారించారు. దీంతో పోలీసులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ప్రభుత్వ భూమిని కాపాడ్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని, అక్రమ కట్టడాలను వెంటనే అరికట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. విధి నిర్వాణలో కార్యదర్శి నారాయణ బైక్‌పై వెళ్తున్న క్రమంలో మున్నూరు కాపు సంఘ నాయకుడు చెదలు సత్యనారాయణ కారుతో ఢీకొనగా కార్యదర్శికి చాతి భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. కారుతో ఢీకొన్న నాయకులపై కేసు, పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున అనుమతి లేకుండా ధర్నా, రాస్తారోకో చేపట్టిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అందరికి న్యాయం..

### -మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీతోనే అందరికి న్యాయం జరుగుతుందని మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు.ఆదివారం తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఎస్ ఎల్ గౌడ్ ఆద్వర్యంలో గ్రామంలోని మహిళా సంఘం సభ్యులు,యువకులు,కుల సంఘాల నాయకులు మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్యనారాయణ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువాలు కప్పి సాదారంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావటానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు.పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎల్ గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రచార రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ

**- కోరుకంటి కోసం వినూత్న రీతిలో బిఆర్ఎస్ నేత తోట వేణు విభిన్న ప్రచారం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచారం నిర్వహించే ప్రచార రథాలను రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్, బిఆర్ఎస్ పార్టీ రామగుండం ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావులు జెండా ఊపి ప్రారంభించారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ముందు ఈ కార్యక్రమం నిర్వహించారు. రామగుండం నియోజక వర్గంలో ఎన్నికలు దగ్గరవుతున్న కొద్ది ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు, వారి మద్దతు దారులు తమ తమ ప్రచారాలను ముమ్మరం చేశారు. గోదావరిఖి పట్టణానికి చెందిన కార్మిక నాయకలు, బిఆర్ఎస్ నేత తోట వేణు తమ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌కు మద్దతుగా విభిన్న శైలితో కూడిన ఏకో ఫ్రెండ్లీ త్రిచక్ర వాహనాలను రూపొందించారు. ఆదివారం స్థానిక చౌరస్తాలో ఈ ప్రచార వాహనాలను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ ఎన్నికల పరిశీలకులు నారదాసు లక్ష్మణ్ రావు చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని పలు వీధుల గుండా ముందస్తుగా రికార్డు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీలను, ఇప్పటి వరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ సాగే ఈ పర్యావరణ హిత ప్రచార వాహనాలను ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. రామగుండంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా ముందుకు సాగాలంటే ప్రజా సంక్షేమ బిఆర్ఎస్ ప్రభుత్వానికి మరొక సారి పట్టం కట్టి కోరుకంటి చందర్‌ను గెలిపించాలని, పలు బస్తీలలోని ప్రజలను కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తోట అనసూర్య, సమ్మెట స్వప్న, కొమురయ్య, క్రాంతి, ఠాగూర్, జీనత్, విశాల్, ఇబ్రహీం, పద్మ, నగేష్ తదితరులున్నారు.

# తెలంగాణలో యాదవులకు అన్యాయం చేస్తున్న కెసిఆర్ సర్కారు

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్**

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణలో యాదవులకు కెసిఆర్ సర్కారు అన్యాయం చేస్తున్నదని గొర్ల కాపరుల సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో ఆదివారం ముత్తారం మండల యాదవ సంఘం మండలాధ్యక్షుడు కాసు తిరుపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గొర్ల కాపర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాదవ, కురుమ కార్పొరే షన్లను ఏర్పాటు చేసిన తెలంగాణలో రెండవ విడత గొర్రెల పంపిణీ పథకంలో మిగిలి ఉన్న గొర్రెల యూనిట్ల నగదు బదిలీగా మార్చాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 100 కోట్లు ఉన్న ఎన్‌సిడిసి రుణాలను మాఫీ చేయాలని అన్నారు. జులై 7న తెలంగాణ ప్రభుత్వం డిడిలు కట్టింది అని బాహాటంగా ప్రకటన చేసిందని, 1,20,000 మంది డిడిలు కట్టగా 27వేల మందికి గొర్రెల పంపిణీ చేశారని అన్నారు. మిగతా 93వేల మందికి ఇవ్వలేదని అన్నారు. లక్షా 20వేల మందికి గాను 525 కోట్ల రూపాయలు డిడిల రూపకంలో తీసుకొని 461 కోట్ల రూపాయల విలువ చేసే గొర్ల యూనిట్లను పంపిణీ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ విషయంలో నగదు బదిలీ రూపంలో పంపిణీ చేయకపోతే నవంబర్ 2న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. నిరసను మండలంలోని గొల్ల కురుమలు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మారేడు గుండా రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బక్కతట్ల కుమార్ యాదవ్, గ్రాడ్యుయేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్కల జితేందర్ యాదవ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాత సదానందం యాదవ్, జంగా కొమురయ్య యాదవ్, నాయకులు పెద్దమ్మల గట్టయ్య యాదవ్, మారం రఘు యాదవ్ తదితరులున్నారు.

# యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పట్టణ మహిళా ప్రతినిధుల సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీ బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా ప్రతినిధుల సమావేశం కార్పొరేటర్లు సాగంటి శంకర్, మందల కిషన్ రెడ్డి, బాదె అంజలి దేవీ, పట్టణ అధ్యక్షులు మేడి సదానందం, 15వ డివిజన్ ఇన్‌ఛార్జి కుమార్ నాయక్, మహిళా అధ్యక్షురాలు విజయా చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా నాయకురాలు మూల విజయా రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఆర్ మహిళలకు చేసిన అభివృద్ధిని వారు వివరిస్తూ, రాష్ట్రంలో అమలులో ఉన్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించే బాధ్యత పార్టీ మహిళలకు ఉండాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలోల రామగుండం అభ్యర్థి కోరుకంటి చందర్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, స్థానిక వమిళలంతా ముఖ్యమంత్రి కెసిఆర్‌కు గెలుపు బహుమతిగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ల మహిళా అధ్యక్షులు స్వరూపా రోజా, శంకుతల, బానోతు బుజ్జమ్మ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరికలు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంత మంది బిఆర్ఎస్‌లో చేరారు. అడవీ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ బర్ల చంద్రమౌళి, నాయకులు బిరుదు రాజన్న, నాంసాని నారాయణ, బర్ల రూపేష్, బర్ల రునిల్ కుమార్, కొట్టే సంపత్, కొలిపాక కుమార్‌తోపాటు పలువురు బిఆర్ఎస్‌లో చేరగా, వారికి పెద్దపల్లి జడ్పి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ అభ్యర్థి పుట్ట మధూకర్ ఆదివారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథనిలో బిఆర్ఎస్ జెండా ఎగురేసేలా కార్యకర్తలు ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్ తదితరులున్నారు.

# తనిఖీల్లో రూ.58వేల నగదు స్వాధీనం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఎన్నికల కోడ్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ వద్ద పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించగా ఆర్మూర్ నుండి కోరుట్ల వైపుకి వెళ్తున్న ఒక కారులో రూ.58500లను ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకన్నారు. కాగా స్వాధీనం చేసుకున్న ఇట్టి నగుదుకు ఎలాంటి రశీదు చూపకపోవడంతో అట్టి నగదును సీజ్ చేసి సంబంధితా జిల్లా జిల్లా అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.




# బెహరాన్ దేశంలో బతుకమ్మ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పద్మశాలీ సమాజ్ బెహరాన్ వారి ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ వేడుకలను బెహరాన్ దేశంలో కన్నడ సంఘ హాల్ మనామాలో ఘనంగా నిర్వహించారు. బెహరాన్‌లో నివసిస్తున్న పద్మశాలీయులు కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత పూజ, బతుకమ్మ, దాండియా ఆటలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను కనుల పండువగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సమాజ్ బెహరాన్ అధ్యక్షులు అల్లె గంగాధర్, వేముల కృష్ణ, నాయకులు సుదర్శన్, సుధాకర్, శ్రీనివాస్, శ్రీధర్, కృష్ణహరి, గంగాధర్, మధుకర్, శ్యామ్‌ప్రసాద్, వంశీ, శంకర్, పరమేశ్వర్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని సాయిబాబా ఆలయంలో రాష్ట్ర వంజరి సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో జిల్లా వంగరి అధ్యక్షుడు బొమ్మల శంకర్, ముస్కెరి తుక్కారాం, ఆరే శంకర్‌ల ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బామెల శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మన వంజరి సంఘం విద్యార్థులు మంచిగా చదువుతూ ఇలా ఎన్నో పురస్కారాలు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జగిత్యాల వంజరి అధ్యక్షుడు నవ్వతు అంజయ్య, రవి, రాజు, శంకర్, సుధాకర్, లక్ష్మీనారాయణ, రవి, నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని సీతారామబజారులోని వేంకటేశ్వర ఆలయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణమహోత్సవం ఆదివారం కన్నులపండువగా సాగింది. వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో వేంకటేశ్వరస్వామి ఆలివేలు మంగ పద్మావతితో కల్యాణ మహోత్సవం జరిపించారు. పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగశహారతులతో పాటు కట్నకానుకలు సమర్పించారు. గ్రామ పురోహితుడు రాచర్ల పార్థసారధిశర్మ స్వామివారి కల్యాణమహోత్సవం జరిపించారు. కల్యాణ మహోత్సవ అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు కల్యాణమహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. శ్రీ వేంకటేశ్వర భక్తమండలి దగ్గరుండి కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# కాంగ్రెస్‌లో చేరిన లేబర్ యూనియన్,ఆటో యూనియన్ గంగపుత్ర నాయకులు

**పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన 23,24 వార్డులకు చెందిన నాయకులు ఆదివారం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాణినగర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీలో చేరిన జగిత్యాల లేబర్ యూనియన్ అధ్యక్షులు ఆరుమూల ధర్మయ్య ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆరెల్లి శ్రీను గంగపుత్ర సంఘ నాయకులు గుమ్ముల శంకర్, ఆరుముళ్ల నారాయణ, యువకులు నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్య కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత ఉమ్మడి రాష్ట్రంలో మత్స్య కార్మికులు ప్రధానంగా గంగపుత్రులు లేని గ్రామాల్లో ముదిరాజులు ఏ గ్రామమైన ఆ గ్రామ చెరువు ప్రభుత్వానికి ఏ రకమైన అధికారం లేకుండా కేవలం స్థానికంగా ఉన్నటువంటి మత్స్య పారిశ్రామిక సహాకార సంఘానికి మాత్రమే అధికారం అప్పగించడం జరిగింది. ఏ గ్రామంలో ఏ పట్టణంలో వేలం పద్ధతి లేకుండా మత్స్యకార్మిక సహాకార సంఘానికి హక్కు కల్పించింది కాంగ్రెస్‌పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంలో జీవన్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సంఘ భవనానికి కావాల్సిన స్థలం కేటాయించడం నిధులు కేటాయించడం చేప నారు ఫైర్‌స్టేషన్ పక్కన ఉన్న కొద్ది స్థలాన్ని కేటాయించి చేపల మార్కెట్‌నిర్మాణం చేపట్టడం జరిగింది. చేపల వృత్తి ప్రమాదకరమైన వృత్తిని తెలిపారు. మన అందరికీ తెలుసు చాలామంది గంగపుత్ర సోదరులు చేపల వేటకు వెళ్లి ప్రమాదంలో మరణించడం జరిగింది. మత్స్య కార్మికులకు ప్రమాద భీమా పెన్షన్ సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి, కాంగ్రెస్ బలోపేతానికి తోడ్పడాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరచాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.

# రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలి

**టిపిటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :




రిలీవ్ కానీ ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులు, డిఎలు వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. జగిత్యాల స్థానిక ధరూర్ క్యాంపు కార్యాలయంలో టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన నిర్వహించడమైంది. ఈ సందర్భంగా భోగ రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియ అర్ధాంతరంగా ముగియడం దురదృష్టకర మని, ఎంతో మంది ఉపాధ్యాయులు పదోన్నతులు బదిలీలు కొరకు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తుంటే అధికారుల అలసత్వం కొందరు ఉపాధ్యాయుల అత్యాశ అలసత్వం కొందరి ఉపాధ్యాయులు అత్యాశ అత్యుత్సాహం వల్ల తీరని నష్టం జరిగిందని, ఇట్టి ప్రక్రియ ఎన్నికలు ముగిసిన వెంటనే కొనసాగించాలని జనవరిలో సెప్టెంబర్‌లో రెండు సార్లు బదిలీలు పదోన్నతులు ప్రక్రియ సాఫీగా నిర్వహించడానికి కెవియేట్ పిటిషన్ దాఖలు చేయాలని టిపిటిఎఫ్ పక్షాన అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని, ఒకవేళ ముందస్తుగా కెవియేట్ దాఖలు చేసినట్లయితే ప్రక్రియ సజావుగా సాగే అవకాశం ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం బదిలీ పొందిన ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని ఎక్కడైనా ఉపాధ్యాయుల కొరత ఉంటే సర్దుబాటు చేయాలని కోరుతున్నారన్నారు. ఇట్టి సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం మాట్లాడుతూ నెలలు తరబడి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ,అలాగే పెండింగ్ డిఎలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సమావేశ అనంతరం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించబోయే మహాసభల కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సూద రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్ల గోవర్ధన్, అప్పాల గంగయ్య, చిర్నేని రాజారెడ్డి, జొన్నల విజయ్‌కుమార్, వేముల సుధాకర్, కొత్త రామ్‌కుమార్, లావుద్య రాజయ్య, జిడిగె మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలోని 3 లక్షల మంది నా కుటుంబ సభ్యులే

- బైపాస్‌రోడ్డును బాగు చేసినాం
- తాగునీటి ఇబ్బందులు తొలిగించినాం
- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



గుంతలు, కయ్యలతో ప్రమాదకరంగా మరిన్ని బైపాస్ రోడ్డును బాగు చేసినామని, కృష్ణానగర్, అరవింద్‌నగర్‌లో కొత్తపైపు లైన్లు నిర్మించి తాగు, నీటిసమస్యలు తొలగించామని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 22,37 వార్డుల్లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు వార్డుల పరిధిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయమంటే ఎట్లుంటదో అనే పరిస్థితి గతంలో ఉండేదని, కానీ నేడు వార్డుల్లో 22 మందికి సిఎం సహాయనిధి నుండి ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. 260 మందికి వివిధ రకాల పించన్లు అందిస్తున్నాము. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన డబుల్‌బెడ్ రూమ్ స్కీంలో 53 మందికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇచ్చామన్నారు. రాని వారికి సైతం ఇండ్లు ఇస్తామన్నారు. నిరుపేదలైన వైశ్యలకు కూడా కళ్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేశామన్నారు. బిసి, ఎస్సీ, మైనార్టీల మాదిరిగానే త్వరలో అగ్రవర్ణ పేదలకు సైతం రాష్ట్రంలో 119 గురుకులాలను ప్రారంభి. స్తామన్నారు. వార్డుకు చెందిన వారు సేవ గుణం, ఆధ్యాత్మిక చింతన కలవారని, అందుకే వార్డు పరిధిలో రూ.1.20 కోట్లతో ఆలయాలు, కుల సంఘాలకు నిధులు ఇచ్చామన్నారు. రైతు భీమా మాదిరిగానే పేదలకు సిఎం భీమా పేరుతో రూ.5 లక్షల భీమాను అందిస్తామన్నారు. మోతె చెరువు కట్ట వద్ద మోరి కట్టి బతుకమ్మ నిమజ్జనానికి తంతెలు కట్టించామన్నారు. ప్రజలకు సత్వర న్యాయం అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లా కోర్టు, పోక్సో కోర్టులను ఏర్పాటు చేశామన్నారు. తాతల కాలం నాడు కట్టించిన ఇండ్ల గురించి కొందరు గొప్పలు చెప్పుకుంటూరు. కొత్తవి కట్టించినవి ఒక్క ఇల్లు లేదని, కానీ కెసిఆర్ కాలనీలో 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, నాయకులు వీరబత్తిని శ్రీనివాస్, జితేందర్, మహేందర్, ఆడెపు సత్యం, అజీజ్, సుభాష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు గుర్తిస్తారు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ఎవరెన్ని కుట్రలు పన్నిన జగిత్యాల నియోజకవర్గంలో ఎగిరేది కాషాయపు జెండానే అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని 38వార్డు మోతె మాల వాడ అంబేద్కర్ నగర్‌కు చెందిన 100 మంది మహిళలు, యువకులు మ్యాదరి అశోక్, నిర్మల సరిత ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు భారతీయ జనతాపార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా. భోగ శ్రావణి. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ ఇప్పటి వరకు జగిత్యాల నియోజకవర్గంలోని ఆడబిడ్డ పోటీకి, ఏ పార్టీ అవకాశం ఇవ్వలేదని అన్నారు. సామాజిక, సమన్యాయం దిశగా బిజెపి ఆలోచన చేసి ,బలహీన వర్గాలకు చెందిన ఆడబిడ్డకు అవకాశం ఇచ్చిందని గుర్తు చేశారు. పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్‌కుమార్, రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్టల వరుణ్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, జిల్లా కోశాధికారి సుంకెట దశరథరెడ్డి, బిజెపైయం జిల్లా ఉపాధ్యాక్షులు మెరుగు ఉమేష్, మ్యాదరి శ్రీనివాస్, తిట్ల అనిల్, ప్రసాద్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త :



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన యమ ధర్మరాజు ఆలయంలో అర్చకులు ఆదివారం స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామి వారికి అర్చకులు మన్య సూక్తం, ఆయుష్య సూక్తంతో అభిషేకం నిర్వహించారు. అలాగే హోమం, హారతి, మంత్రపుష్పం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ మాజీ సర్పంచ్ కరుణాకర్, హస్నాబాద్‌కు చెందిన 60 మంది బిజెపి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌లో యువకుల చేరికపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేయాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో దూడ గంగాధర్, బత్తుల గంగాధర్, జున్ను రాజేందర్, జితేందర్, మల్లారెడ్డి, నవీన్, అంజి, శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఇంటింటా ప్రచారం

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 22వ వార్డులో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం



చేసిన ఎమ్మెల్యే దంపతులు డా. సంజయ్ కుమార్, రాధిక 22వ వార్డుకి చెందిన 100 మంది కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువత బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మాజీ కౌన్సిలర్ వీరబత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, నాయకులు జితేందర్, మహేందర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామ బిఆర్ఎస్‌పార్టీ యూత్ అధ్యక్షులు తోట మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు పడిగెల గంగారెడ్డి, గొల్లపల్లి చందు, లింగన్న, జగన్, తదితరులు ఉన్నారు.

# తిరుమలగిరి భారీ బహిరంగ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు

**నూతనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**

తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో నిర్వహిస్తున్న సమర శంఖారావం బారీ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని ఆయా గ్రామాల నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బారీగా తరలివెళ్లారు. ఈ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతుండడంతో ప్రజలంతా బారీగా బయలుదేరి వెళ్లారని, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు, రైతుల కోసం ఏర్పాటు చేసిన రైతుబంధు వంటి అనేక పథకాలే వారి హ్యాట్రిక్ విజయానికి పునాదులు అవుతాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. తరలివెళ్లిన వారిలో ఎంపీపీ బూరెడ్డి కళావతి రెడ్డి, జెడ్పీటీసీ కందుల దామోదర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు చూడి



లింగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

**ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు ఆకర్షితులై ఆలేరు మండల కేంద్రం రాఘవాపురం, కొలనుపాక, ఆలేరు గ్రామల నుండి ఆదివారం రోజున బీఎస్పీ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తుంగ కుమార్ ఆద్వర్యంలో తన అనుచరులతో 50 మందితో అయిలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐసీసీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డు సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు వివరించి గెలుపు లక్ష్యంగా సైనికుడిలా పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని దీమా వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లచ్చిరెడ్డి

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త**



ప్రతే ్యక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నేరేడుచర్లకు చెందిన కొణతం లచ్చిరెడ్డి ఆదివారం బిఆర్ఎస్ పార్టీలోచేరగా హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి గులాబి కండువా కప్పి ఆహ్వానించారు. లచ్చిరెడ్డితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్ట వెంకటరెడ్డి, లావుడియా, శ్రీనునాయక్, తిక్కల రామారావులు కూడా పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి హ్యాట్రిక్ విజయానికి కార్యకర్తలు చిత్తశుద్ ధతో పని చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీలో పని చేసే నాయకులకు, కార్యకర్తలకు ఎల్లపుడు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు అరబండిసురేష్, కొణత ం సత ్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, గ్రంధాలయ కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయులు, మత ్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, కౌన్సి లర్లు బాషా, సాయి, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, పిఏసిఎస్ చైర్మన్ అనంతు శ్రీను,కల్లూరు సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి రాజేష్, బొల్లేపల్లి సీతారాములు, పంగ శ్రీను, వజ్రంశ్రీను, జానీ, మారయ్య, ఐత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా పసుల అశోక్‌యాదవ్ నియామకం

**నూతనకల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పసుల అశోక్‌యాదవ్‌ను నియమించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అశోక్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పెద్దలందరికీ దన్యవాదాలు తెలియజేసి పార్టీ అబివృద్ధి కొరకు, జరగబోయే ఎన్నికల్లో విజయం సాదించడానికి అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహేశ్వరం, చంద్రకళ, వెంకన్న, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జటంగి గణేష్, సామ ఉపేందర్‌రెడ్డి, రేణుగుంట రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్య గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**ఆలేరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం బహదూర్ పేట, చొల్లేరు, కాంగ్రెస్ నాయకులు మేడారం సమ్మక్క సారక్క గిరిజన దేవతలకు ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గడ్డమీద శ్రీనివాస్, దొంతిసారం శంకర్, ఆర్యోజు శ్రీనివాస్, గడ్డంమిది పెద్ద శ్రీనివాస్, కమ్మంపల్లి శివకుమార్, లింగాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

**పెన్‌పహాడ్, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**



ప్రతి ఇంటికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో చేరవేయాలని సర్పంచ్ దరావత్ బిక్షం నాయక్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని న్యూ బంజారా హిల్స్ తండా గ్రామంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రతి ఒక్కరికి మేలు చేసే విధంగా ఉందని ఆసరా పించన్ల పెంపు, సౌభాగ్య లక్ష్మీ, రైతు బీవ పెంపు పేదలకు వర్తింపు, రైతుబందును 16 వేలకు పెంపు, కేసీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా 15 లక్షల వరకు వైద్య సౌకర్యం లాంటి ప్రతి పథకాలు ప్రజా రంజక పథకాలని వీటిని సద్వినియోగం చేసుకోవాలంటే అందరూ బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి మూడోసారి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు హుస్సేన్, మల్సూర్, రూప్ల, సక్రు, శ్రీనివాస్, కళ్యాణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాలన, అభివృద్ధిని చూసి గెలిపించండి

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 29 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వంలో స్వచ్ఛ పాలన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి కోరారు. ఆదివా రంనే ే ండుచర్లలో బిఆర్ఎస్ పార్ి ట కార్యాల యంలో ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్ కలిగిన నాయకుడని కొనియాడారు. ఈనెల 31న హుజూర్ నగర్‌లో జరిగే ముఖ్యమంత్రి ఆశీర్వాద సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చే విధంగా ప్రచారం నిర్వహి ంచి జయ ప్రదం చేయాలని కోరారు. ఈ సభతో హుజూర్‌నగర్‌లో మరొక పార్టీ చెప్పుకోవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను, రాబోయే ఎన్నికల్లో ప్రజలకు అందించనున్న నూతన పథకాలు మేనిఫెస్టోను ఇంటింటికి చేరవేయాలన్నారు. రైతుబంధు, దళితబంధు,బిసిబంధు లాంటి అద్భుత పథకాలు ప్రపంచంలో ఏ దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు రూ.3వేల పెన్షన్, రూ.400లకే గా ్యస్ సిలిండర్, రూ.2 వేల నుండి రూ.5వేల వరకు పెన్షన్, రూ.10 వేల నుండి రూ.15వేల వరకు రైతుబంధు పెంపు, సన్నబియ్యం, కెసిఆర్ బీమా పథకం తదితర అంశాలను ఇంటింటికి ప్రచారం చేయాలన్నారు. అక్కడ సీట్లు అ మ్ము



కున్నడబు ్బలతో ఇక్కడ నాయకులను గొర్రెల్లా కొనుగోలు చేస్తున్న నాయకత్వం కావాలో, అర్ధరాత్రి తలుపు తట్టినా సహాయం అందించే నాయకత్వం కావాలో ప్రజలకు అవగాహన కల్పించాల్సి న బాద్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. కెసిఆర్ ఏ మాట చెప్పినా అమలు చేస్తాడని ఇది ప్రజలు ఎరిగిన సత్యమన్నారు. మాయమాటలు నమ్మితే ప్రజలు మోసపోయే ప్రమాదం ఉన్నందున కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. అంతకుముందు మండలంలోని దిర్శించర్ల బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి పేరు మీద గ్రంధాలయ అభివృద్ధికమిటి చైర్మన్ గుర్రంమార్కండేయులు ప్రత్యేకంగా తయారు చేయించిన ఎన్నికల ప్రచారం పాటల సిడిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, బిఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అరబండి సురేష్‌బాబు, కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి, మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మత ్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, పిఏసిఎస్ చైర్మన్ అనంతు శ్రీను, కౌన్సి లర్లు బాషా, సాయి, గ్రంధాలయ చైర్మన్ గుర్రంమార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత ్తలూరి సైదులు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, కరీముల్లా, వెంకన్న, నారాయణ, రాజేష్, చం ద్రయ్య , వెంకటరెడ్డి, మారయ్య, శ్రీను తదితరులున్నారు.

# దొరల దౌర్జన్య పాలనను బద్దలు కొట్టాలి

**సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ**
**మహిళలకు, బీసీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బీజేపీ**
**వేములవాడ రాజన్నను దర్శించుకుని ప్రచారం ప్రారంభం**

సిరిసిల్ల టౌన్:



సిరిసిల్ల నియోజకవర్గంలో దొరల దౌర్జన్య పాలన కొనసాగుతుందని బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి దొరల గడిల పాలనను బద్ద లుకొట్టాలని సిరిసిల్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ పిలుపు నిచ్చారు. ముం దుగా ఆదివారం వేముల వాడ శ్రీ రాజరాజేశ్వ రస్వామిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం సిరిసిల్ల పట్టణంలో ప్రచారాన్ని ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లా డుతూ సిరిసిల్లలో ఉన్న ప్రతీ కార్యకర్త ఒక శక్తితో సమానమ న్నారు. మహిళలకు, బీసీలకు పెద్దపీట వేసి బీజేపీ పార్టి సముచిత న్యాయం కల్పించిం దన్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదన్నారు. బీజేపీ మాత్రమే బీసీలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. కేంద్ర మంత్రులుగా, రాష్ట్రపతిగా మహిళలకు అవకాశం కల్పించిన పార్టి కేవలం బీజేపీయేనని, తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించడం గొప్ప విషయమన్నారు. ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా కంటే, ఒక కార్యకర్తగా తాను భావిస్తానన్నారు. తాను బీజేపీలో చేరిన అనంతరం సిరిసిల్ల బాధ్యతలు పార్టీ అధిష్టానం నాకు అప్పగించిందని, సెస్ ఎన్నికలలో అధికార పార్టీ అవకతవకలకు పాల్పడి గెలిచిందని ఆరోపించారు. సిరిసిల్లలో షాడో మంత్రి కెటిఆర్ పాలనను గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయ న్నారు. ఇక్కడి బీజేపీ కార్యకర్తలను అధికార పార్టీ ఎన్ని కష్టాలు పెట్టిన నిలబడి పార్టీ కోసం పనిచేశారని గుర్తుచేశారు. ఈ ఎన్నికలలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో ఎన్నికల ఇంచార్జీ కర్ణాటక ఎమ్మెల్యే విఠల్ సోమన్న, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, అడెపు రవీందర్, కమ్మరి శంకర్, పట్టణ అధ్యక్షులు నాగల శ్రీనివాస్, వంగ అనిల్‌గౌడ్, వేణలతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజన్న **సిరిసిల్ల వార్త**

## బిజెపికి రాజీనామా చేసిన మామిడాల

ఎలిగేడు,ప్రభాతవార్త :



బిజెపి ఎలిగేడు మండల అధ్యక్షుడిగా ఉన్న మామిడాల రమేష్ బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన వ్యక్తిగత పనుల్లో బిజీ ఉండడం వల్ల పార్టీకి సమయం కేటాయించక పోవడంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

## ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం పనికిరాదు

**తిర్యాని వైద్యాధికారి హర్షవర్ధన్**

తిర్యాని,ప్రభాతవార్త;

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం పనికిరాదని తిర్యాని వైద్యాధికారి హర్షవర్ధన్ పేర్కొన్నారు.ఆదివారం కుమరంభీం జిల్లా డిప్యూటి వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు తిర్యాని మండలంలోని గంభీరావుపేట గ్రామంలో తిర్యాని వైద్యశాల ఆధ్వర్యంలో వైద్యశిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా వైద్యాధికారి హర్షవర్ధన్ మాట్లాడుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలే కదా అని నిర్లక్ష్యం చేయరాదని అలాచేస్తే కొన్ని సందర్బాల్లో ప్రాణంతకంగా కూడా మారవచ్చని అందుకే ఏ చిన్న ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యశాలకు వచ్చి పరిక్షలు చేసుకుని చికిత్సలు తీసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.ప్రస్తుతం విష జ్వరాల సీజన్ ఉన్నందున ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అలాగే ఇంటి పరిసరాల చుట్టూ నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు.అలాగే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం 43మందికి సాధరణ వైద్య పరిక్షలు నిర్వహించి 7గురి రక్తనమూనాలను సేకరించి మందులను పంపిణి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి నైతం శ్రీనివాస్,హెల్త్ సూపర్‌వైజర్ ప్రమీల,ఏఎన్ఎం రాధ,కళావతి,ఆశా కార్యకర్తలు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో విజయం సాధిద్దాం

జన్నారం, ప్రభాతవార్త

సమిష్టి కృషితో ఖానాపూర్ నియోజకవర్గంలో విజయం సాధిద్దాం అని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెడ్మ బోజ్జు అన్నారు. ఆదివారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ద్విచక్ర ర్యాలీ నిర్వహించి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ టికెట్ ఖరారు. అయిన తరువాత మొదటిసారి అభ్యర్థి మండలానికి వస్తున్న సందర్భంగా ఇందనపల్లి నుండి ఆయన వాహనాలకు ఘన స్వాగతం పలికి అక్కడనుండి ర్యాలీగా మండలకేంద్రంలోని బస్టాండ్ వరకు వచ్చింది. అక్కడ నుండి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీరంతా గట్టిగా కృషి చేస్తే ఖానాపూర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో పార్టీ కార్యకర్త రాష్ట్రంలోని ప్రజా వ్యతిరేక పాలన విషయాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని ప్రజలకు మంచిగా వివరించి మన పార్టీ ఓట్లు వేసేలా వారికి అన్ని రకాలుగా వివరించాలని ఆయన సూచించారు. అదేవిధంగా మన పార్టీ ప్రకటించిన 6గ్యారంటీల పతాకాన్ని ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధికి పనిచేసిన వారిని పార్టీ ఎన్నటికి మరిచిపోదని దానికి నిదర్శనం నాకు ఈ ఎన్నికలలో పోటీచేసే అవకాశం కల్పించడమేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముఘర్ ఆలీఖాన్, మేకల మాణిక్యం పార్టీ జిల్లా మండల నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, ఏనుగు శుభాష్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, యం.రాజశేఖర్, వై. కమలాకర్ రావు, సయ్యద్ ఫసివుల్ల, మచ్చ శంకరయ్య, ముత్యం రాజన్న, గంగన్న యాదవ్, పాదం రాకేష్ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

జన్నారం, ప్రభాతవార్త

జన్నారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఆదివారం రోజున మండల కేంద్రానికి వచ్చిన పార్టీ అభ్యర్థి వెడ్మ బోజ్జ పటేల్ మండంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజు కాంగ్రెస్ పార్టీకి ఆదరణ పెరిగిపోతుందని ప్రతి రోజు పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీపై నమ్మకంతో పార్టీలోకి చాలామంది వస్తున్నారని వారి నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్

మందమర్రి, ప్రభాతవార్త

స్థానిక సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ వారి ఆధ్వర్యంలో 59వ వార్షిక క్రీడల్లో భాగంగా ఆదివారం ఇంటర్ డిపార్ట్‌మెంటల్ క్రికెట్ క్రీడను నిర్వహించారు. కాగా ఈ క్రికెట్ పోటీలలో ప్రథమ బహుమతి కాసిపేట-1అండ్2 గ్రూప్, రెండవ బహుమతి కెకె అండ్ ఎస్‌కె గ్రూప్ సాధించారు. ఈ కార్యక్రమంలో క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, మందమర్రి ఏరియా కో ఆర్డినేటర్ ఏ.రవికుమార్ జనరల్ కెప్టెన్ టి.చిన్నయ్య, గ్రౌండ్ ఇంచార్జ్ నస్పూరి తిరుపతి, క్రికెట్ కెప్టెన్ పి.క్రాంతి కుమార్, క్రీడాకారులు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్ర ముస్లిం డిక్లరేషన్ సభ నిర్వహణ

**-ముఖ్య అతిథిగా ఎస్‌కెయుసఫ్ బాబా(స్కైబాబా)**

**కవి రచయిత, జెఏసి కోకన్వీనర్**

మందమర్రి, ప్రభాతవార్త

తెలంగాణాలో ముస్లిం కమ్యూనిటి పెద్ద సమూహం దాదాపు 13% ఓట్లు కలిగి ఉంది ప్రతి నియోజకవర్గంలో గణనీయమైన ఓట్లు కలిగి ఉండటమే కాకుండా రాష్ట్రంలో దాదాపు 40, నియోజకవర్గాలలో గెలుపు ఓటములను ప్రభావితం చేసే నిర్ణాయశక్తిగా ఉంది. అయినప్పటికి వీరిని ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంకు లాగానే చూస్తూ అన్యాయం చేస్తువస్తున్నాయి. జస్టిస్ సచార్ కమీటీ రంగనాథ్ మిశ్రా కమీషన్, రాష్ట్రంలో సుధీర్ కమీషన్, తెలంగాణ తొలి బీసీ కమీషన్ ముస్లింల వెనుకబాటుతనాన్ని స్పష్టంగా తేల్చి చెప్పి ఉన్నాయి. ముస్లింలు ఎన్నో చోట్ల దళితుల కన్నా వెనుకబడి ఉన్నారని జస్టిస్ సచార్ కమిటీ స్పష్టం చేసింది. విద్యా, ఉద్యోగ రంగాలలో అట్టడుగున పడి అల్లాడుతున్నారని గణాంకాలతో సహా వివరించింది. 1924 వరకు ఇండియన్ డిప్రెస్డ్ క్లాసెస్లో ఎస్సీ హోదా కలిగి ఉన్న ఎన్నో ముస్లిం కమ్యూనిటీలను స్వాతంత్ర్యం తరువాత 1950లో ఆ హోదా తొలగించి ఓపెన్ కేటగిరిలో వేసేసిన చరిత్ర ఉంది. (బిసి-బి) కేటగిరిలోని ముస్లింలు మిగతా బీసీ కులాలతో పోటీ పడి రిజర్వేషన్ అవకాశాలను పొందలేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. 2004 ఎన్నికల్లో 7% రిజర్వేషన్ కల్పిస్తామని హామి ఇచ్చి గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 4% రిజర్వేషన్ కూడా ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉంది. గత 9 ఏళ్ళుగా ముఖ్యమంత్రిగా ఉన్నా చంద్రశేఖర్ రావు తాను రెండుమార్లు 12% రిజర్వేషన్ హామీ ఇచ్చి గంపగుత్తగా ముస్లింల ఓట్లు వేయించుకుని ఏదో మొక్కుబడిగా అసెంబ్లీలో బిల్పాస్చయిచి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పంపి చేతులు దులుపుకున్నారు. వారు చెత్తబుట్టలో వేసారు. కేంద్రప్రభుత్వం మీద ఎటువంటి ఒత్తిడి పెట్టిన పాపాన పోలేదు. అన్ని బిల్లులకు పార్లమెంట్‌లో సపోర్ట్ చేసిన టిఆర్ఎస్ అండ్ బిఆర్ఎస్ ముస్లిం రిజర్వేషన్ల ఒత్తిడి చేయలేకపోయింది. ఈడబ్ల్యూఎసన ఉపయోగించుకుని ఎస్టీలకు 6% నుండి 10% పెంచిన తెలంగాణ ముస్లిం ప్రజల రిజర్వేషన్ విషయంలో వివక్షకు పూనుకుంటున్నది. 2023 అక్టోబర్ 15 ఆర్భాటంగా విడుదల చేసిన బిఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ముస్లిం సంఓఏమమం, అభివృద్ధి, విద్యా, ఉపాధి, రిజర్వేషన్ల పై ఎటువంటి బరోసా ఇవ్వలేని పరిస్థితి. తెలంగాణ సాధనోద్యమ పోరాటంలో సబ్బండ వర్గాలతో కలిసి ముస్లిం ప్రజలు పోరాడారు. ఇప్పుడు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన, దగాపడిన ముస్లింలుగా ఈ ఎన్నికలలో తమకు జరిగిన అన్యాయాలను అవలోకం చేసుకుంటూ ప్రధానరాజకీయ పార్టీల ముందు ఈ సదస్సు ద్వారా ఒక స్పష్టమైన "ముస్లీం డిక్లరేషన్" మీ ముందు పెడుతున్నాం ఈ కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, ఎండి ఇషాక్, ఎండి షరీఫ్, ఎండి జవిదాఖాన్, షేక్, అజీమొద్దిన్, ఎండి జాఫర్. షేక్.మహ్మద్, ఎంఎ రహీం, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథ్ వెరబెల్లి మంచిర్యాల నియోజకవర్గ బిజేపి టికెట్ కేటాయించాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లికి మంచిర్యాల అసెంబ్లీ బిజెపి టికెట్ కేటాయించాలని వారి సేవలను పార్టీ గుర్తించాలని గుర్తిస్తుందని నమ్మకంతో విశ్వాసంతో ఉన్నామని బిజెపి మంచిర్యాల జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడంలో రఘునాథ్ వెరబెల్లి క్రియాశాలకమైన పాత్ర పోషించారని వారు పార్టీ అభివృద్ధి కొరకు విస్తృతంగా పర్యటనలు చేసి కష్టపడ్డారని వారి సేవలను పార్టీ గుర్తించాలని అన్నారు. కరోనా కష్టకాలంలో మెడికల్ కిట్లు నిత్యవసర సరుకులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక సహాయం వారికి బ్యాగులు నోట్ బుక్స్ నిరుద్యోగులకు రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ద్వారా సేవా భారతి ద్వారా ఉచిత కోచింగ్ స్టడీ మెటీరియల్ అందిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి మహిళలకు బతుకమ్మ నాణ్యమైన చీరలు అందిస్తూ రైతుల పక్షాన పాదయాత్ర ధర్నా రాస్తారోకోలు చేస్తూ పార్టీ తరుపున ఉప ఎన్నికలలో నిలబడి రఘునందన్ రావు,ఈటల రాజేందర్ గెలుపులో కీలక పాత్ర పోషించి జిహెచ్ఎంసి వరంగల్ కార్పొరేషన్ ఎన్నికలో నాగర్జున సాగర్ మునుగోడు ఉప ఎన్నికల్లో ముఖ్య భూమిక పోషించి ప్రజా నాయకుడైనా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా ఉద్యమిస్తున్న రఘునాథ్ సేవలు పార్టీ వినియోగించుకోవాలని వారు నిలబడితే పార్టీ మంచిర్యాల అసెంబ్లీలో తప్పకుండా గెలుస్తుందని పార్టీ అధినాయకత్వం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ కుమార్, బిజెపి పార్లమెంట్ బోర్డ్ సభ్యులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి ప్రత్యేక చొరవ తీసుకుని వారికి మంచిర్యాల బిజెపి టికెట్ కేటాయించాలని పార్టీని అభివృద్ధి చేసే ప్రధాత అయిన రఘునాథ్‌ని గుర్తించాలని గుర్తిస్తారని పార్టీ మీద విశ్వాసంతో నమ్మకంతో ఉన్నామని తెలియజేస్తున్నాం అన్నారు.

# రామగుండంలో బలమైన శక్తి, ఎదురులేని పార్టీ బిఆర్ఎస్

- కాంగ్రెస్ పార్టీ అబద్దపు ప్రచారాలను ప్రజలు నమ్మరు
- గెలుపు ధీమాలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ ఎదురు లేని, అతి బలమైన రాజకీయ పార్టీ అని, ఈ సారి బిఆర్ఎస్ పార్టీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ 65వేల సభ్యులతో, 15వేల మంది క్రియాశీల సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక అతి పెద్ద రాజకీయ పార్టీ అని కోరుకంటి చందర్ వివరించారు. అలాగే రామగుండం నియోజక వర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశ పెట్టి కొనసాగిస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలను అనుభవిస్తున్న 50వేల మంది లబ్ధిదారులు ఉన్న నియోజక వర్గం అని ఆయన తెలిపారు. ప్రాథమిక స్థాయిలో ఇంత బలమైన శక్తిగా ఉన్న రాజకీయ పార్టీ బిఆర్ఎస్ అని, కోరుకంటి చందర్ పార్టీ అంతర్గతంగా ఉన్న బలాన్ని వివరించారు. క్షేత్ర స్థాయిలో బలమైన శక్తిగా ఉన్నందు వలన మరోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని నమ్మకంతో చెప్పుతున్నట్లు ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇంత బలమైన శక్తిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ అబద్దాలు చెబుతూ ప్రజలను నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నారని, వారి అబద్దపు ప్రచారాలను తిప్పి కొడుతున్నారు. గడిచిన అయిదేళ్ల కాలంలో ఈ ప్రాంతంలో దశాబ్దాలుగా ప్రజలు ఎదురు చూస్తున్న మెడికల్ కాలేజీ సాధించామని తెలిపారు. అలాగే సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, జిల్లా స్థాయి కోర్టు భవనం, ఐటి పార్కు తదితర ముఖ్యంగా సాధించిన ప్రాజెక్టులను ఆయన తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ హయాంలో అంతర్గాం స్పిన్నింగ్ మిల్స్, రామగుండం పవర్ హౌస్‌ల మూసివేత, ఎఫ్‌సిఐ లాంటి పరిశ్రమలు మూసివేయడంతోపాటు సింగరేణి సంస్థలో గోల్డెన్ షేక్ హ్యాండ్ పేరిట దాదాపు 20వేల మంది కార్మికులను తొలగించారని ఆయన తెలిపారు. ఇలా అనేక విధానాల ఫలితంగా కార్మిక వర్గం వీధిన పడిందని, ఇక తెలంగాణ రాష్ట్రం కావాలని కెసిఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం ఫలించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఉద్యమ నాయకులు కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఈ సింగరేణి కాలరీస్ ప్రాంతం సస్యశ్యామలంగా వర్ధిల్లుతుందని ఆయన చెప్పారు. వచ్చిగా ఉన్న సింగరేణి సంస్థను ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన కుట్రలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తిప్పి కొట్టామని ఆయన అన్నారు. రామగుండం ఏరియాలో అనేక అరాచకాలు సృష్టించిన కాంగ్రెస్ పార్టీ ఈ సారి పెద్ద ఎత్తున అబద్దపు ప్రచారాలు చేస్తూ ప్రజలను నమ్మించే కార్యక్రమం చేస్తున్నారని, ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో రామగుండం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు, నాయకులు మాదాసు రామ్మూర్తి, నడిపల్లి మురళీధర్ రావు, తోడేటి శంకర్, బుచ్చిరెడ్డి, పి.రవి, చిప్ప రాజేష్ తదితరులున్నారు.

# మహిళా సాధికారిత బిజెపితోనే సాధ్యం


- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి



**మంథని - ప్రభాతవార్త:** మహిళా సాధికారిత కేవలం భారతీయ జనతాపార్టీ ద్వారనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహిళా మోర్చ అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక ఆధ్వర్యంలో సిరిపురం గ్రామానికి చెందిన 40మంది మహిళలు బిజెపి పార్టీలో చేరగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అంటే కేవలం వంటింటికి పరిమితం కాదని వారికి పరిపాలించే సత్తా ఉందని బిజెపి నిరూపించిందన్నారు. దీనికి అ నుగుణంగానే చట్టసభల్లో 33శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత బిజెపికే దకుతుందన్నారు. మంథని నియోజకవర్గంలో బిజెపి గెలుపులో మహిళల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన పలువురు యువకులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణ క్రాంతికుమార్, నాయకులు సబ్బని సంతోష్, హరీష్,, కెక్కెర్ల మహేష్, బోసెల్లి శంకర్, సమ్మయ్య, ముస్కుల అరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కులసంఘాలపైననే.. మూడు రాజకీయ పార్టీల.. స్పెషల్ ఫోకస్

- హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్ల నాడి సర్వేలకు చిక్కడు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొద్ది రోజుల్లో జరుగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికలలో రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల దృష్టి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం పైననే కేంద్రీకృతమై ఉంది. గత 23 సంవత్సరాలుగా నాటి కమలాపూర్, నేటి హుజురాబాద్ నియోజకవర్గాలలో ఏడు సార్లు ఎన్నికలలో విజయం సాధించి, తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న బిజెపి అభ్యర్థి, రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా అలుపెరగని ఆశయంతో రాజకీయాలలో ముందుకు అడుగులు వేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, సింగపూర్ రాజేశ్వర్‌రావు మనమడు ఒడితల ప్రణవ్‌బాబు రాజకీయాలకు ప్రత్యక్షంగా కొత్త అయినా, పరోక్షంగా పావులు కదిపిన ఘనపాఠే. ఈ ముగ్గురు ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల మధ్య హుజురాబాద్ దంగల్‌లో ఎవరికి వారు నువ్వా.. నేనా.. ? అనే విధంగా రాజకీయంగా పావులు కదుపుతున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 106 గ్రామపంచాయితీలు, 16కు పైగా అమ్లేట్స్ కలిగి ఉన్న ఈ నియోజకవర్గంలో సబ్బండ వర్గాల కులాల ప్రజలు ఉన్నారు. ఇప్పుడు బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నేతలు రాజకీయాలలో కాకలు తీరిన నేతలను తమ నమ్మకమైన వ్యక్తులుగా క్రియాశీలక అడ్వైజర్లుగా ఎంచుకుని, మండలాల వారిగా, గ్రామాల వారిగా, కులసంఘాలపై దేగా కళ్లతో స్పెషల్ ఫోకస్ పెట్టి, కులసంఘాల నేతలను ఇప్పటికే మచ్చిక చేసుకుంటున్నారు. కులాల వారిగా ఎస్సి, బిసి, మైనార్టీలు, అగ్రవర్ణ కులాల వారిగా గ్రామాలలో వారికి గతంలో ఉన్న పరిచయాలు ఆ కులానికి ఆ గ్రామంలో ఉన్న ఓట్ల సంఖ్య ఆధారం చేసుకుని, రాజకీయ పార్టీల నేతలు ఆయా సామాజిక వర్గాలకు సామూహిక న్యాయం జరిగేవిధంగా అభివృద్ధి పనులకు, వ్యక్తిగత పనులకు, కుల సంఘాల భవన నిర్మాణాలకు చేయుత నివ్వడానికి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. గ్రామాల వారిగా.. ఫలానా.. ఫలానా.. కులం ఆ కులానికి చెందిన నలుగురు పెద్ద మనుషులు ఎవ్వరు ఏ రాజకీయ పార్టీలలో కొనసాగుతున్నారు. ఏం చేస్తే.. వారు మనవైపుగా వస్తారు. ఆ గ్రామంలో ఆ కులపెద్దకు, ఆ కుల ఎవరు వ్యతిరేకం అన్న అంశాలను లోతుగా తెలుసుకుని, ఓట్లున్న కులాల వారిగా ఓకేవైపు పడేవిధంగా నేతలు పావులు కదుపుతున్నారు. మరికొన్ని మండలాలలోని గ్రామాలలో గంప గుత్తగా ఆ కులాలకు చెందిన ఓట్లు తమ పార్టీకి గుర్తుకే పడేవిధంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు గ్రామాలలో ఆయా కులాలు, కులసంఘాలు, పెద్ద మనుషులతో పాటు ఆర్ఎంపి డాక్టర్లు, ఎల్ఐసి ఏజెంట్లు, మహిళా పొదుపు సంఘాలు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, స్మార్ట్ భారత్ విలేజ్ కో ఆర్డినేటర్లపై రాజకీయ పార్టీల నేతలు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆయా గ్రామాలలో వార్డుల వారిగా ప్రభుత్వ పరంగా అందుతున్న సంక్షేమ ఫలాలు వారు ఏ పార్టీకి సహకరిస్తున్నారు. మనకు వ్యతిరేకంగా ఉన్నారా.. అనుకూలంగా ఉన్నారా.. అన్న అంశాలను నిశితంగా విశదీకరించుకుని, ఆయా పార్టీల రాజకీయ నేతలు వారి వైపుకు తిప్పుకుని మచ్చిక చేసుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామాలలో యువతి, యువకులపై ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు స్పెషల్ ఫోకస్ పెడుతున్నారు. మండలాలలో, గ్రామాలలో ప్రత్యేకంగా బాహాటంగా బయటకు వచ్చి ప్రచారాలు చేసే చురుకైన ఓటర్లకు మూడు రాజకీయ పార్టీల నేతలు బరువు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఏ గ్రామంలో ప్రచారం ఆ గ్రామంలోనే జరిగేవిధంగా, ఏ వార్డులో ఉన్న ఓటర్లు ఆ వార్డులోని బాధ్యత గల కులాల పెద్ద మనుషులకు అప్పగిస్తున్నట్లు తెలుస్తుంది.

**బయట ఉన్న ఓటర్లపై ప్రత్యేక దృష్టి.** హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో ఉద్యోగ, ఉపాధి దృష్ట్యా ఉన్నత చదువుల దృష్ట్యా దూర ప్రాంతాలలో ఉంటున్న ఈ ప్రాంతానికి చెందిన ఓటర్ల యొక్క లిస్టులను గ్రామాల వారిగా రాజకీయ పార్టీల నేతలు సేకరిస్తున్నారు. ఎన్నికల తేదికి ఒకరోజు ముందుగా వచ్చి ఓటు వేసి పోవడానికి వారికి అయ్యే ప్రయాణ చార్జీలు సైతం రాజకీయ పార్టీల నేతలు వారే బరిస్తామంటూ గ్రామాలలో బాధ్యత గల వ్యక్తులకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఒక్కొక్క గ్రామంలో రాజకీయ పార్టీల వారిగా ఎవరు ఏ పార్టీకి ప్రచారం చేస్తున్నారు. ఎవరు ఎవరి కోసం ఓటు వేయమని చెబుతున్నారు. ఆ గ్రామం నుండే ప్రత్యేక దూతలను రాజకీయ పార్టీల నేతలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఓట్ల కోసం మద్యం, డబ్బు, ఇతర గిఫ్ట్‌లు అందించే వారిపై ఓ ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఉంచాలని ఎవరికి వారు వారి అనుచరులకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈటల ఇలాకాలో గతంలో జరిగిన ఎన్నికల కంటే నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గం వ్యాప్తంగా ఈ సారి వింతలు, విశేషాలు చోటు చేసుకుంటాయి. ఈ రోజు వరకు ఎవరికి వారే.. గెలుపు ధీమాలో ముందుకు సాగుతున్నారు. ఈ సారి గెలుపు ఓటములు అభ్యర్థులకు గానీ, సర్వేల నాడికి గానీ, అంత సులువుగా ఓటర్ నాడి చిక్కదని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. ఎవరు గెలిచిన ఈ నియోజకవర్గంలో స్వల్ప ఓట్ల మెజార్టీతోనే గెలుపు ఓటములు ఉంటాయని విశ్లేషకులు అంటున్నారు. అన్ని రాజకీయ పార్టీల దృష్టి మాత్రం కులసంఘాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నారు. రానున్న 30రోజుల్లో రాజకీయంగా ఇంక ఎన్నెన్ని పరిణామాలు జరిగనున్నాయో.. వేచి చూడవల్సిందే.

# ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి

- కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్స్ శిక్షణ ఇచ్చిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- పాల్గొన్న పార్లమెంటరీ ఇన్‌ఛార్జి మోహన్ జోషి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజా ఆమోదం పొందాయని, ఆ ఆరు పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకు వస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ జోషి అన్నారు. ఆదివారం నాడు గోదావరిఖని పట్టణంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన బూత్ లెవల్ ఏజెంట్ సమావేశం, శిక్షణ కార్యక్రమం జరిగింది. రామగుండం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గం ఇన్‌ఛార్జి, ఎఐసిసి ప్రతినిధి మోహన్ జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామగుండం నియోజక వర్గ ప్రజలు బిఆర్ఎస్ అవినీతి పాలన, దుర్మార్గానికి జరుగుతున్న ధర్మ యుద్ధమే ఈ ఎన్నికలు అని రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఈ శిక్షణ తరగతులకు భారీ ఎత్తున హాజరైన అభ్యర్థులు వివిధ కమిటీల అధ్యక్షులు, ప్రధాన నాయకులు, మహిళలు అభ్యర్థులు హాజరయ్యారు. దుర్గానగర్‌లోని ఆర్‌కె గార్డెన్స్‌లో ఆదివారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ శిక్షణ తరగతులను పెద్దపల్లి పార్లమెంటరీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి, ఎఐసిసి మెంబర్ మనోహర్ జోషి ఆధ్వర్యంలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నేతృత్వంలో ప్రారంభమైన శిక్షణ తరగతులకు రామగుండం నియోజక వర్గంలోని 262 పోలింగ్ బూత్‌లలో పాల్గొనబోయే కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్స్ భారీ సంఖ్యలో సుమారుగా 3వేల మందికి పైగా హాజరయ్యారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని, అలాగే ఓటర్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా మలుచుకునే క్రమంలో కుటుంబ సభ్యులుగా వారిని గౌరవిస్తూ మన వైపు తిప్పుకునే ప్రయత్నం చేయాలని, ప్రధానంగా న్యూట్రల్‌లో ఉన్న ఓటర్లను మన వైపు తిప్పుకునే ప్రయత్నం చేయాలని, మన ఓటర్లన్ని తెలిసినప్పటికీ కూడా ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా వారిని నిరంతరం మోటివేట్ చేస్తూ ఉండాలని, అలాగే ఓటింగ్ జరుగుతున్న పోలింగ్ బూత్‌లో ఎన్నికలు జరిగే ముందు ఏ విధంగా బూత్ లెవల్ ఏజెంట్స్ జాగ్రత్త పడాలి, ఏ విధంగా అబ్జర్వ్ చేయాలి, ఏ విధంగా స్పందించాలని, బూత్ లెవల్ ఏజెంట్స్ బాధ్యతలు ఏమిటి, తప్పుడు పోలింగ్ జరగకుండా మనం ఏ విధంగా స్పందించాలన్న విషయాలతోపాటు విధి విధానాల గురించి మెంటర్‌తో పోలింగ్ బూత్‌లో జరిగేటువంటి ప్రతీ ఒక్క అంశాన్ని బూత్ లెవల్ ఏజెంట్స్‌కు తెలియజేసే విధంగా డిజిటల్ స్క్రీన్‌పై మక్కాన్‌సింగ్ సమక్షంలో వేలాదిగా తరలి వచ్చిన బిఎల్ఓ ఏజంట్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులకు, వివిధ కమిటీల అధ్యక్షులకు, ఉపాధ్యక్షులకు, కార్పొరేటర్లకు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్పొరేటర్లు, ఆయా విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మహిళా సంఘం నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఓలు, ఏజంట్లు పాల్గొన్నారు.

# మృతుని నేత్రాలు దానంచేసిన కుటుంబ సభ్యులు



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన పాముల నతీష్(37)అనే యువకుడు 5రోజుల క్రితం ప్రమాదవశాత్తు తన పొలం వద్ద వరి కోస్తుండగా ట్రాక్టర్ కిందపడి తీవ్రగాయాలు కాగా, కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందగా, కరీంనగర్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారికి మృతుడు నతీష్ రెండు నేత్రాలను మృతుని భార్య పాముల సౌజన్య అందజేశారు. తనకుమారుడు మృతిచెందినప్పటికీ మరొకరికి కంటిచూపు ఇవ్వాలని అందజేసినట్లు తల్లిదండ్రులు మదనమ్మవెంకటనర్సయ్య, కుటుంబ సభ్యులు తెలిపారు.

# జోజిరెడ్డిని గెలిపించండి

**- ఏఐఎఫ్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా బండ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి తన నియోజకవర్గ మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని, ఇది ఈ నియోజకవర్గానికే పరిమితమైన మేనిఫెస్టో మాత్రమేనని, రాష్ట్ర వ్యాప్త మేనిఫెస్టో కూడా అతి త్వరలో ప్రజల ముందు ఉంచుతామన్నారు. కరీంనగర్ అభ్యర్థి అంబటి జోజిరెడ్డిని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలు సింహం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ముందుకు తీసుకు వెళతున్నారని అన్నారు. గత నెల రోజులుగా ప్రచారంలో దూసుకెళ్తున్నారని, ప్రజా సమస్యలపై పోరాడే తత్వం తనదని పేర్కొన్నారు. తన 40 ఏళ్ల రాజకీయాలకు తావు లేకుండా నిక్కచ్చిన, అవినీతి లేని, పారదర్శక పాలన అందిస్తారని అన్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు తేజ్ దీప్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, జిల్లా నాయకులు కురువెల్లి శంకర్, చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల విజయ్‌కుమార్, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని సాధన హై స్కూల్‌లో 1998-99 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించుకున్నారు. చదివిన రోజుల పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులను నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కామారం చిన్నప్ప, ప్రధానోపాధ్యాయులు కాసర్ల వరప్రసాద్, ఉపాధ్యాయులు అజయ్ కుమార్, సత్యం, అనిల్ కుమార్, చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి సాధ్యం అయ్యింది, అవుతుంది





**- వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు**

**- అయిదు గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఒడితెల**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని, దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా గుర్తింపు తేవడానికి అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ కోరారు. ఆదివారం రోజున చిగురుమామిడి మండలంలో ప్రారంభమైన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, ఉల్లంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలన్నింటిని అమలు చేశారని, భవిష్యత్ ఎన్నికల్లో కూడా మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీల



అమలు కచ్చితంగా నెరవేర్చి తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండే విధంగా కృషి చేస్తామన్నారు. అయిదు గ్రామాల్లో పది సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులను చూసి మరోసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి తమ అమూల్యమైన ఓటు ద్వారా గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి అని చెప్పుకోవటానికి ఒక్క నాయకుడు కూడా లేని పార్టీ వారు చెప్పే కల్లబొల్లి మాటలను నమ్మవద్దని, అరవై ఏండ్లలో ఎంతో మోస పోయామని, తిరిగి అలాంటి పరిస్థితి మళ్ళీ తెచ్చుకోవద్దని, గత ప్రభుత్వాల హయాంలో విద్యుత్, సాగునీరు, త్రాగునీటికి ఎన్నో కష్టాలు పడ్డామని రాబోవు రోజుల్లో అలాంటి కష్టాలు మళ్ళీ కొనితెచ్చుకోవద్దని ఎమ్మెల్యే కోరారు. ముచ్చటగా మూడోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గంలో మిగిలి పోయిన అభివద్ధి పనులను పూర్తి చేయుటకు అవకాశం ఇవ్వాలని చేతులెత్తి మొక్కి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ కొమ్మెర మహేందర్ రెడి, మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, రైసస జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, రైసస మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, ఉపసర్పంచ్‌లు, ఆయా గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ వివిధ శాఖల, హోదాల నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## బదిలీ అయిన టీచర్స్‌ను

# వెంటనే రిలీవ్ చేయాలి

**- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల బదిలీ అయిన టీచర్స్‌ను రిలీవర్‌తో సంబంధం లేకుండా వెంటనే రిలీవ్ చేయాలని టీపీటీఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బదిలీ చేసి రిలీవర్ లేదు అనే సాకుతో బదిలీ అయిన టీచర్స్‌ను రిలీవింగ్ చేయకపోవడం బాధాకరం అని, అందువల్ల బదిలీ అయిన టీచర్స్ అందరినీ ఎలాంటి షరతులు లేకుండా రిలీవ్ చేసి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## అవినీతి అక్రమాలకు

## అండగా మంత్రి గంగుల కమలాకర్

**- ప్రతిపక్షాలను విమర్శిస్తే ఊరుకునేది లేదు**

**- సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** తీగల వంతెన నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలకు మంత్రి గంగుల కమలాకర్ అండగా నిలుస్తున్నారని, మంత్రి తప్పులను విమర్శించే ప్రతిపక్షాలను విమర్శిస్తే ఊరుకునేది లేదని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు ఆరోపించారు. శనివారం తీగల వంతెనను పరిశీలించిన మంత్రి ప్రతిపక్షాలపై అసహనంతో తన తప్పును కప్పిపుచ్చుకోవడం కోసం విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. మానేరు వాగుపై నిర్మించిన తీగల వంతెన నాణ్యత లోపించి రోడ్డు, డాంబరన లేచి పోవడం సైడ్ వాళ్లకు పగుళ్లు వచ్చాయని, ఈ సంఘటనపై స్పందించి సీపీఐ, ఇతర పార్టీల నాయకులు స్పందించి తీగల వంతెన పరిశీలిస్తే మంత్రి తట్టు కోవడం లేదని అన్నారు. అధికార దాహంతో మంత్రి ప్రతి పక్షాలపై సహనం కొల్పోయి మాట్లాడుతున్నారని, ఇది వారి అవివేకానికి నిదర్శనం అని విమర్శించారు. నాణ్యత లేకుండా నిర్మాణం చేసిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాల్సింది పోయి, ప్రతి పక్షాలపై విరుచుకుపడడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసి, నాసిరకం నిర్మాణాలు చేస్తే ప్రతి పక్షాలు ఊరుకోవని, ఎక్కడైనా నిలదీస్తామని అన్నారు. మంత్రి తీగల వంతెన పట్ల ప్రజలకు తప్పుడు రిపోర్టు ఇస్తున్నారని, కాంట్రాక్టర్లకు కొమ్ము కాస్తున్నారని, మంత్రికి చిత్తశుద్ధి ఉంటే తీగల వంతెన నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలని పైడిపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి

**ఇచ్చిన మాట కట్టుబడి ఉండేది కాంగ్రెస్‌పార్టీ**

**టిఆర్‌నగర్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా**

**మినీ ఇండియా టిఆర్‌నగర్ అన్ని కులాలు,మతాలకు ఐక్యవేదిక**

**ఇంటింటా కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం**

**నిరుపేదల ఇంటి నిర్మాణం కల కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**ఇల్లులేని నిరుపేదలందరికీ అర్హత ప్రాతిపదికన ఇల్లు మంజూరు చేస్తాం**

**కళ్యాణలక్ష్మితో పాటు నవ వధువుకు తులం బంగారం కానుకగా ఇస్తాం**

**టిఆర్‌నగర్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ఇంటింటా ప్రచారం**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అన్ని రంగాల అభివృద్ధి చెందుతాయని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేది కాంగ్రెస్‌పార్టీ మాత్రమే అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం తారకరామానగర్‌లో ఆదివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి,ఇంటింటా ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్‌కు అండగా నిలువాలని,కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలంటూ అభ్యర్థించారు.ఎమ్మెల్సీ ప్రచారానికి ప్రజలు నీరాజనం పట్టారు.టిఆర్‌నగర్‌తో ప్రజా జీవితంలో విడదీయలేని అనుబంధం ఉంది అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు.జగిత్యాల పట్టణానికి ఉపాధికోసం వచ్చిన నిరుపేదలతో పాటు,జగిత్యాల పట్టణం,పరిసర గ్రామాల్లోని ఇల్లులేని నిరుపేదలకు,ఇల్లు నిర్మించేందుకు స్థలం సేకరించి,ఇళ్ల నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు.నిరంతరం తాగునీరు అందించేందుకు బావులు తవ్వించి,ట్యాంకులు నిర్మించామని,అన్ని మతాల ప్రజలకు విద్యను అందుబాటులోకి తీసుకువచ్చి, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియం పాఠశాలలు ఏర్పాటు చేశామన్నారు. టిఆర్‌నగర్‌లో స్థలం ఉండి ఇల్లులేని నిరుపేదలకు నాలుగు నెలల్లో రూ.5 లక్షలు మంజూరు చేయించి,ఇల్లు నిర్మించే బాధ్యత నాది అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసానిచ్చారు.ప్రతి ఆడబిడ్డకు రూ.2500, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం కానుక,బిడి కార్మికులందరికీ పెన్షన్,సిలిండర్ రూ.500 లకు అందిస్తామని అన్నారు.నూకపల్లిలో స్థలం సేకరించి 4000 మందికి ఇల్లు నిర్మాణం చేపడితే కాంగ్రెస్‌కు పేరు వస్తుందని,ఆ నిర్మాణాన్ని నిలిపి వేసి డబుల్‌బెడ్‌రూం నిర్మాణం చేపట్టారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రణాళిక బద్ధంగా ఏటా స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనంతో పాటు విద్యార్థులకు ఉదయం నాణ్యమైన అల్పాహారం అందిస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.1000 అందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు.

# గెలిచిన వెంటనే చల్లూరును మండలం చేస్తా..

**- కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు**
**- అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి**

వీణవంక, ప్రభాత వార్త:



నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే చల్లూరును మండలంగా చేపిస్తానని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఆదివారం వీణవంక మండలం చల్లూరు గ్రామ ఫంక్షన్ హాల్ లో మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి 50మంది బిఆర్ఎస్ లోకి రాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనం తరం జరిగిన కార్యకర్తల సమావేశంలో అభ్యర్థి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కేసీఆర్ అమలు చేసిన పథకాలను ప్రజలకు సవిరంగా వివరించాలని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. తెలంగాణ వస్తే చీకటి మయమవుతుందని చెప్పిన వారే నేడు తెలంగాణ వెలుగులు చూసి ఆశ్చర్యపోతున్నారని అన్నారు. దేశంలో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. కొత్త మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను పొందుపరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సర్పంచ్ జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్యలతో పాటు బిఆర్ఎస్ లో చేరిన పొన్నాల సదయ్య, బండి సమ్మయ్య, శ్రీకాంత్, చంద్రయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రజలు సల్లంగా ఉండాలి.. రేపు జరిగే ఎన్నికల్లో నేనే గెలవాలి

**- పోశవ్వ తల్లి నీ దయ..**
**- మొక్కులు చెల్లించుకున్న కౌశిక్..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల కోలహాలం ఇప్పటికే హోరందుకుంది. ఆదివారం హుజురాబాద్ మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో పొచమ్మతల్లి బోనాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని, పోశవ్వ తల్లి.. నా ప్రజలు సల్లంగా ఉండాలి.. రేపు జరిగే ఎన్నికల్లో నేనే నీ బిడ్డగా గెలవాలి.. తల్లి నీ దయ అంటూ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి కొటక్క మొక్కులు మొక్కుక్కున్నాడు. నియోజకవర్గంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో గ్రామదేవత పొచమ్మ తల్లిగా విరాజిల్లుతుంది. ఆలయ పూజరులు గ్రామంలోని మహిళలు కౌశిక్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాలుగున్నర కోట్ల ప్రజల దయతో.. మొక్కొటి దేవతల ఆశీస్సులతో మూడోసారి అధికారం చేపట్టబోతున్నదని, మ్యానిఫెస్టోలో ప్రత్యేకంగా మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు 3000 రూపా యలు ఇవ్వడం జరుగుతుందని కౌశిక్‌రెడ్డి తెలిపారు. దీనితో పాటు గృహలక్ష్మి పథకం కింద విడుతల వారిగా 3లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గడచిన 8సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చం ద్రశేఖర్‌రావు మహిళ అభివృద్ది కోసం ఎంతగానో కృషి చేసాడని ఆయన గుర్తు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో సబ్బండ వర్గాల ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, దళితబంధు, పెన్షన్లు, అత్యధిక సంఖ్యకులకు అందించడం జరగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీని హుజురాబాద్‌లో ఓడించే సత్తా ఏ రాజకీయ పార్టీకి లేదని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎవ్వరు సానుభూతి కోసం ఎన్ని రకాల ఎత్తుగడలు వేసిన ఎవరు కరిగిపోవల్సిన అవసరం లేదని, నియోజకవర్గ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ది మీరు ముఖ్యంకాని, మీ పేరు చెప్పుకుని జీవించే నేతలు



హుజురాబాద్‌లో అవసరం లేదన్నారు. పొచమ్మ తల్లి సన్నిధిలో బోనం ఎత్తుకుని వచ్చిన తల్లుల అందరు మీ కడుపులో పుట్టిన బిడ్డగా నన్ను ఆశీర్వందించాలని, ఒక్కసారి హుజురాబాద్ అభివృద్ది అంటే ఏమిటో మీ వాకిళ్లలో చేసి చూపెడుతానని కౌశిక్‌రెడ్డి చేతులెత్తి మొక్కుతు ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి గ్రామ సర్పంచ్ తాటికొండ పుల్లాచారి, సీనియర్ బిఆర్ఎస్ నేత చొల్లేటి కిషన్‌రెడ్డి, మంథెన శ్రీనివాస్‌లతో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ బిఆర్ఎస్ నేతలు, గ్రామ మహిళలు వందలాది మంది పాల్గొన్నారు.

# దసరా మామూలు ఇవ్వలేదని మటన్ షాప్ మూసివేసిన మున్సిపాలిటీ ఉద్యోగి

జమ్మికుంట, ప్రభాత వార్త:



దసరా మామూలు ఇవ్వలే దనే అక్కసుతో జమ్మికుంట మున్సిపాలిటీలో విధు లు నిర్వహిస్తున్న ఓ ఉద్యోగి మటన్ షాప్‌ని మూసివేయించిన ఘటన జమ్మికుంట పట్టణంలో చోటుచేసుకుంది. బాధితుడు మహమ్మద్ షాబుద్ధీన్, తల్లి సుల్తానా తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా మున్సిపాలటీ కార్యాలయంలో అనుమతి పొంది మటన్ షాప్‌ని నిర్వహిస్తున్నానని, అయినప్పటికి జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగి దసరా పండుగ సందర్భంగా మటన్ షాప్ నుండి మేకని ఇవ్వాలని, మేకను కూడా కట్ చేసి ఇవ్వాలని తెల్పగా నేను నిరుపేద కుటుంబానికి చెందిన వాడినని, నాకు పెద్ద దిక్కు అయిన తండ్రి లేడని, కష్టపడి పనిచేసుకుంటేనే బ్రతికే కుటుంబం అని, అంత మొత్తంలో డబ్బులు నా వద్ద లేవని బ్రతిమిలాడిన, ఇవ్వని ఎడల షాపు ఎలా నడుపుతావో చూస్తానని పలుమార్లు బెదిరిస్తూ భయబ్రాంతులకు గురి చేశాడని తెలిపారు. అంతేకాక ప్రతినెల 2000 రూపాయలు మాములు ఇస్తేనే నీ షాపు నడిపిస్తానని లేనట్లయితే మూసివేస్తానని, నీ దిక్కున చోటు చెప్పుకోమని బెదిరించేవాడని తెలిపారు. అధికారులు దీనిపై స్పందించి నా కుటుంబాన్ని పోషించే మటన్ షాప్ ని నడుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, నా షాపు మూసివేసిన సదానందం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశాడు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు..

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన యువకులు ఎన్ఎస్‌ఏయు సికింద్రాబాద్ కార్యదర్శి అరవింద్, నాగంపేట గ్రామ మాజీ అధ్యక్షుడు వెంకటేష్, గ్రామ అధ్యక్షుడు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త తన గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో సాగర్, అజయ్, దేవేందర్, రాం రాజ్ కుమార్, శ్రీనివాస్, సదానందం, శ్రీకాంత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## బిసిని ముఖ్యమంత్రి చేస్తే.. సామాజిక న్యాయం జరిగినట్లే..

**బిజెపి సర్పంచ్ మహేందర్..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రేపు జరిగే సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే బిసిని ముఖ్యమంత్రిని చేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించడం హర్షనీయమని హుజురాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ నేరేళ్ల మహేందర్ గౌడ్ అన్నారు. రాష్ట్రంలో 50శాతానికి పైన ఉన్న బిసిలకు రాజకీయ పార్టీలు ఇంత వరకు 50శాతం సీట్లను కేటాయించడం లేదన్నారు. 5శాతం ఉన్నవారికి 12శాతం సీట్లు కేటాయించుకున్నప్పుడు, 50శాతం ఉన్న బిసిలకు రాజ్యాంగ బద్దంగా 50శాతం సీట్లు కేటాయించాలన్న చిత్తశుద్ది వారిలో లేదన్నారు. ఎంతోకాలం తర్వాత బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే బిసి అభ్యర్థి ముఖ్యమంత్రిని చేస్తామని బహిరంగ సభలో ప్రకటించడం, బిజెపి పార్టీకి బిసిలపై ఉన్న గౌరవం అన్నారు. బిసి అభ్యర్థిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేస్తే నిజమైన సామాజిక న్యాయం చేసినట్లేనని నేరేళ్ల మహేందర్‌గౌడ్ అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న బిసిలు ఒకసారి పునరలోచన చేసి ఈ సమాజంలో రాజకీయ పార్టీల నేతల్లో బిసిల పట్ల ఎంత చిత్తశుద్ది ఉందో ఆలోచన చేయాలని మహేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసిలు మేల్కొవల్సిన సమయం ఆసన్నమైందని మహేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేసారు. ఇలాంటి అవకాశాలు మళ్లి ఎప్పుడు వస్తాయో తెలిదని, బిజెపి కేం ద్ర అధిష్టానం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి బిసి బిడ్డ వినియోగించుకోవాలని మహేందర్‌గౌడ్ విజ్ఞప్తి చేసారు.

## ఎమ్మెల్యే గా కౌశిక్ రెడ్డిని గెలిపించుకుందాం

**నాయినేని తిరుపతి రావు**

కమలాపూర్, ప్రభాత వార్త:




హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించుకుందాం అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయినేని తిరుపతి రావు ముదిరాజ్ కులస్థులను కోరారు. కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఉప్పల్ గ్రామ ముదిరాజ్ కులస్థులు పోతిరెడ్డి రఘు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నాయినేని తిరుపతి రావు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్థుల కుల దైవమైన పెద్దమ్మ తల్లి టెంపుల్ డెవలప్‌మెంట్ కు 10 లక్షల రూపాయలను ఇవ్వడం జరిగిందని, మినీ ఫంక్షన్ హాల్‌కు 25 లక్షల రూపాయల ఫండ్స్ తో నిర్మిస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. కౌశిక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే ఉప్పల్ గ్రామాన్ని మండలంగా చేస్తారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల రాజు, మొండిద్దుల రాజమౌళి, మాజీ సర్పంచ్ దేశిని శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి మారేపల్లి నవీన్ కుమార్, ముజీబ్ హుస్సేన్ లతో పాటు ముదిరాజ్ యూత్ సభ్యులు, బిఆర్ఎస్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాలిలో మేడలు కట్టుతున్న బిజెపి

**- అమిత్ షా ప్రకటన పెద్ద జోక్ !**
**- రాష్ట్ర అధ్యక్షునిగా ఉన్న బిసిని తీసేసి ముఖ్యమంత్రిని ఎలా చేస్తారు ?**
**- అసలు ఆ పార్టీకి 119 మంది అభ్యర్థులు లేరు**
**- రామగుండంలో ఎద్దేవా చేసిన మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో భాజాపా అధికారంలోకి వస్తే బిసి నాయకులను ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం పెద్ద జోక్‌గా ఉందని బిఆర్ఎస్ నాయకులు వ్యాఖ్యానిం చారు. భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకులు, కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన ప్రకటనను బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, రామగుండం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు ఇటీవల సూర్యపేటలో చేసిన వ్యాఖ్యలను పెద్ద జోక్‌గా అభివర్ణించారు. గోదావరిఖని పట్ట ణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ రాష్ట్రం లో 119 నియోజక వర్గాలలో పోటీ చేయడానికి 119 మంది నాయ కులు లేని బిజెపి ఎన్నికలలో గెలుపొంది ముఖ్య మంత్రి గురించి మాట్లాడటం అంటే ఇక అంత కన్నా పెద్ద జోక్ ఏమి ఉంటుందని ఆయన అన్నారు. పోయిన ఎన్నికల్లో 119 నియోజక వర్గాలలో పోటీ చేసిన బిజెపి అందులో 110 మంది డిపాజిట్లు కొల్పోయారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు బిసి నాయకుడు ఉంటే ఆయనను తీసేసి రెడ్డి సామాజికి వర్గానికి చెందిన ఎఫ్‌సి నాయకుడిని రాష్ట్ర అధ్యక్షులుగా పెట్టారని, ఇక ఈ సందర్భంలో బిసిలకు ఎలా ముఖ్యమంత్రిని చేస్తారని ఆయన బిజెపి అగ్ర నాయకత్వాన్ని ప్రశ్నించారు. ఎలాగూ ఓడిపోయే పార్టీ కదా రేపు బిసిలను



నివసించడానికి ఇలా ప్రకటించారని అమిత్ షా ప్రకటనను నారదాసు లక్ష్మణ్ రావు విమర్శించారు. అలాగే ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో పూర్తిగా విఫలమైందని, నారదాసు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని తిప్పికొట్టారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ప్రచారం చేస్తుందని, ఆ పార్టీ నాయకుల మాటలు ప్రజలు నమ్మరని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సహజమైన పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను గెలిపించి, మరో అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి రావడం ఖాయం

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి రావడం ఖాయమని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ పల్లె పల్లెకు విజ్ఞన్న నినాదంతో పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 21వ వార్డు శాంతినగర్‌లో ఆయన ఆదివారం గడప గడపకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చేస్తున్న మోసాలను వార్డు సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ వార్డులో తిరుగుతున్నప్పుడు డ్రైనేజీ, మంచినీటి సమస్యలు ఉన్నాయని వార్డు ప్రజలు చెబుతుంటే తనకు చాలా బాధగా అనిపించిందని, స్థానిక మున్సిపల్ చైర్మన్ మమతా రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న 21వ వార్డులో సమస్యలు ఈ విధంగా ఉంటే పెద్దపల్లి పట్టణం పరిస్థితి ఇంకా ఏ విధంగా ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ కుటుంబ పాలన నుంచచి విముక్తి పొందడానికి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు. బిఆర్ఎస్, బిజెపిల నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరుతున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణా రావు ఆదివారం వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుల్తానాబాద్ పూసాలకు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు బాపు నాగరాజు, కదంబాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గోస్కుల సదయ్య, వెన్నంపల్లికి చెందిన కలవేని గాంధీ, గోసుకుల రాజు, యుకే కరీం, గోసుకుల రాకేష్, మునికుంట్ల హరీష్, ముస్కె ప్రశాంత్, రాజ్‌కుమార్, రఘు, బబ్లూ, రమేష్, రాయమల్లు, కలవేని రాజు, పోలుదాసరి రాజు, కాసారపు రాజేందర్, రాజ్‌కుమార్, ఊదరి శ్రీకాంత్‌తోపాటు పలువురు కాంగ్రెస్‌లో చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

## గనులు, విభాగాలలో ప్రచారం నిషేధం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

శాసన సభ ఎన్నికల సందర్భంగా సింగరేణి గనులు, విభాగాలలో రాజకీయ ప్రచారం చేయడం నిషేధమని ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీ సర్క్యూలర్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర శాసన సభకు సారస్వత్రిక ఎన్నికల సందర్భంలో సింగరేణి సంస్థలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేందుకు ఏ రాజకీయ పార్టీ, అభ్యర్థిని అనుమించరాదని తెలిపారు. గనులు, డిపార్ట్‌మెంట్‌లలో ఏదైనా రాజకీయ పార్టీ అబ్యర్థి నిర్వహించే ఎన్నికల ప్రచారానికి ఎవరైనా ఉద్యోగి, ఉద్యోగులు నిర్వహించడం, హాజరైనట్లయితే వారు క్రమశిక్షన చర్యలకు మాత్రమే కాకుండా, వారు అటువంటి సమావేశానికి హాజరైన కాలం వేతనాలను కోతకు గురవుతాయని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు గనులు, డిపార్ట్‌మెంట్‌లలోకి అనుమతి లేకుండా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే ఈ విషయాన్ని ఎన్నికల సంఘం అధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన గోవింద్‌పల్లి యువత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ గోవింద్‌పల్లి బైపాస్ రోడ్డుకు చెందిన ఉప్పరి అక్షయ్,వారి మిత్రులు 100 మంది బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు,కౌన్సిలర్ బద్దం లతాజగన్,సీనియర్ నాయకులు పురుషోత్తంరావు,ఏనుగుల భూమన్న,అంకం సాగర్,మేడిపల్లి ఎంపిటిసి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల సంక్షేమానికి కృషి చేస్తా

పాలకుర్తి, ప్రభాతవార్త.



పద్మశాలీల ఐక్య త, సంక్షేమం కోసం కృషి చేస్తానని కన్నాల పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా ఆది వారం ఎన్నికైన అరికెల సతీష్ అన్నారు. గత నెల 29న జరిగిన ఎన్నికల్లో సతీష్ కన్నాల అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఇందులో భాగంగా ఆదివారం ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కన్నాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కన్నాలలో ఉన్నటువంటి పద్మ శాలీల సంక్షేమంతోపాటు తనవంతుగా మండలంలో ఉన్నటువంటి పద్మశాలీలకు తోడుగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం అరికెల సతీష్‌ను పలువురు శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు. సతీష్‌తోపాటు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా పృథ్వీరాజ్, కోశాధికారిగా సిరిపురం శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా శ్రీ హరి, సలహదారులుగా నారాయణతోపాటు పలువురు ఎంపికయ్యారు.

# పెద్దపల్లి వార్త

## బిఎస్‌పిలో పలువురి చేరికలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజక వర్గ బిఎస్‌పి అసెంబ్లీ అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పెద్దపల్లిలో సుల్తానాబాద్ పట్టనానికి చెందిన జువ్వాజి సంపత్ మాజీ వార్డు మెంబర్, పోలు శ్రీనివాస్ మాజీ వార్డు మెంబర్, మెరుగు కృష్ణ పద్మశాలి సంఘం నాయకుడు, ఆరేపల్లి రాహుల్, దూడెం రమేష్, ఉస్తెం సాగర్‌తోపాటు పలువురు నాయకులు, యువకులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరగా, వారికి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజల వద్ద నుంచి దోచుకున్న సొమ్ముతో ప్రజలను మభ్య పెట్టడానికి ఇంటింటికి వస్తారని అన్నారు. నోట్ల కట్టలకు ఓట్లు అమ్ముకుంటే తిరిగి బానిసలాగా మిగిలి పోవాల్సిందేనని, ఏనుగు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, చంద్రశేఖర్, రోహిత్, రాజయ్య, పోలు రాము, సాయి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సోమారపు ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం స్వతంత్ర అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఆదివారం స్థానిక లక్ష్మిపురం, వీర్లపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ గతంలో ఆయన చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో కూడా లక్ష్మిపురం, వీర్లపల్లి ప్రజలు స్వతంత్ర అబ్యర్థిగా తాను పోటీ చేసినప్పుడు ఎంతో నమ్మకంతో తనను గెలిపించారని, తిరిగి రామగుండం ప్రజలు తనను గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ధరణితో తమకు సమస్యలు ఉన్నాయని అక్కడి ప్రజలు ఆయన దృష్టికి తీసుకు రాగా, తాను గెలిచాక ధరణికి సంబంధించి అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఆర్ఎఫ్‌సిఎల్‌లో ఎవరైతే దళారులను నమ్మి మోసపోయిన బాధితులు ఉన్నారో వారికి కూడా న్యాయం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, రాజమణి, కుసుమ, బిక్షపతి, వెంకటస్వామి, పిడుగు కృష్ణ, ప్రవీణ్, వీరన్న, చంద్రశేఖర్, అవోక్, కిషోర్, రాయలింగు, సునీల్, సూరి తదితరులున్నారు.

## మాజీ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ మేకల సరస్వతీ మైసయ్య 200 మంది కార్యకర్తలతో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరగా, వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని, ప్రతీ ఒక్కరూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతీ పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలున్నారు.

# ధాన్యం దళారుల పాలేనా...

**-వరికోతలు ప్రారంభం అయినా ఇంకా ప్రారంభించని ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

గంగాధర ప్రభాతవార్త:



పంటలు చేతికొచ్చి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలి వస్తుండగా ప్రభుత్వం దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోగా, ధాన్యం దళారుల చేతిలో పోయవలసిందేనా అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట చేతికొచ్చి పది రోజులు కావస్తుండగా ఎన్నికల హడావుడిలో ఉన్న ప్రభుత్వం రైతులను మరిచిపోయిందేమో అంటూ వాపోతున్నారు. ఇదే అదనుగా బావిస్తూ ధాన్యం కొనుగోలులో దళారులు దూకుడు పెంచుతున్నారు. మ్యాచ్చర్ శాతం బట్టి 1700 నుండి 2000 వేల వరకు ధాన్యం సేకరించి మిల్లర్లకు అమ్ముతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అన్ని విధాలుగా మేలు చేస్తున్న మంటూ చెప్పుకుంటున్న పార్టీలు ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలో పట్టింపుకరువైందని రైతులు చర్చించుకుంటున్నారు. గత యాసంగి లో అధిక వడగండ్ల వాన పడి పంటలు నష్టపోవాల్సి వచ్చిందని, వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకుందామంటే అది అందని ద్రాక్షగానే మిగిలిపోతుందేమోనని ఆవేదన చెందుతున్నారు. ఈ వర్షాకాల పంట అనుకూలంగా ఉండి మంచి ఉత్పత్తిదాయకంగా ఉన్నాయన్న తరుణంలో పండించిన పంటను మార్కెట్లోకి తరలిస్తుండగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోగా వాటిని గత్యంతరం లేక దళారులకు అమ్ముకుంటున్నారు. ప్రతి పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ప్రభుత్వం ధాన్యం సేకరించింది. సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ప్రభుత్వము, అధికారులు రైతులపై దృష్టి పెట్టకపోవగా ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉండి దళారులై శరణ్యం అంటూ దళారుల పాలు చేస్తున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని గ్రామాల రైతులు కోరుతున్నారు.

# దొరల పాలనకు చరమగీతం పాడాలి

రామడుగు ప్రభాతవార్త:



ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని దొరల పాలన నుంచి విముక్తి చేయాలని చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని శ్రీరాములపల్లి, చిప్పకుర్తి, రామచంద్రాపూర్ గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా మండల కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ రాబోయే అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ఐదువందల రూపాయలకే మహిళలకు సిలిండర్ ఇందిరమ్మ పథకం కింద ఇల్లు లేని ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు అందజేస్తామని అన్నారు. మహిళలకు ఆర్టీసి బస్సు లో ఉచిత ప్రయాణంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ హామీలను పక్కా ప్రణాళికతో అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పంజాల శ్రీనివాస్ గౌడ్, బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు, కొల రమేష్, రాములు గౌడ్, కట్ల శంకర్, బాపిరాజు, తోట రవి, మహ్ద్ ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతయిన మంత్రి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మాయమాటలు చెప్పి ముందుకు వచ్చే నాయకులను నమ్మకుండా ప్రజలు కారు గుర్తుకు ఓటేసీ కెటిఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, గంద్యాడపు రాజు, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, కమ్మరి రాజరాం, శివయ్య, చేరాల వెంటస్వామిగౌడ్, చేవుల మల్లేశంలతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**రైతులకు ఎస్సై మహేష్ కౌన్సిలింగ్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



వాహనదారులకు ఇబ్బందులు కల్గకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై మహేష్ కోరారు. వరికోతలు ప్రారంభమయిన దృష్ట్యా ఆదివారం గంభీరావుపేట మండలంలోని రైతులకు ఎస్సై కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపై వరి ధాన్యం కుప్పలు ఆరపోయడం మూలంగా ప్రమాధాలు జరిగే అవకాశముందని రైతులు జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. వరి కుప్పల మూలంగా ఎవ్వరికైన ప్రమాధం జరిగిన పక్షంలో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ ఒక్క రైతు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని కోరారు.

# మాజీ ఎంపీపీ కుటుంబం పార్టీ మారుతారా..?

ఎలిగేడు,ప్రభాతవార్త :

మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గయ్యలు పార్టీ మారతారని గుసగుసలు మండలంలో వినబడుతున్నాయి. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరికి కుడి భూజంగా పనిచేసే దాసరి గెలుపు కోసం కష్టపడ్డ ఎంపీపీ కుటుంబం బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తితో ఉన్నారా త ఎన్నికల్లో చురుకుగా పనిచేసిన ఎంపీపీ కుటుంబం ఈ సారి ప్రచారంలో ఎక్కువగా పాల్గొనక పోవడంపై పార్టీ మారే యోజనలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. దళిత నాయకుడుగా పేరు ఎంపీపీ కుటుంబం మండలంలో దళిత బ్యాంకును ప్రభావితం చేసే నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడితే పార్టీకి పెద్ద ఎదురుదెబ్బేనని పరిశీలన భావిస్తున్నారు.

# చొప్పదండి వార్త



## ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించిన నేత్రదాత అన్వేష్

ఓదెల, ప్రభాత వార్త:



తన కుమారుడు చనిపోయిన మరో ఇద్దరికి చూపును ప్రసాదించాలనే గొప్ప సంకల్పంతో నేత్రదాత అన్వేష్ తల్లిదండ్రులు నేత్రదాత దానానికి ముందుకు వచ్చారు. వివరాల ప్రకారం....ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన నోముల అన్వేష్ మృతి చెందగా ఆయన నేత్రాలను దానం చేస్తే ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి అవగాహన కల్పించారు. అందుకు కుటుంబ సభ్యులు అంగీకరించగా ఎల్‌విపి టెక్నిషియన్ గాజుల సతీష్ ద్వారా నేత్రాలను సేకరించి ఐ బ్యాంక్ హైదరాబాద్ కు తరలించారు. దు:ఖంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించుటకు ముందుకు వచ్చిన తల్లి తండ్రి స్వరూప రాజు, బాబాయ్ రవి, నానమ్మ సువర్ణ ను, ప్రోత్సహించిన డాక్టర్ దాసరి శంకర్, సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి. శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, పృథ్వీరాజ్, వాసు, సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, ఆడెపు సత్యనారాయణ, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, ప్రతినిధి బేణిగోపాల్ త్రివేది అభినందనలు తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొనడంతో అన్వేష్ మృతి కేసును దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని మడక గ్రామంలో శనివారం రాత్రి మడక గ్రామానికి చెందిన నోముల అన్వేష్(15) తండ్రి నోముల రాజేందర్ మోటార్ సైకిల్ పై పోత్కపల్లి నుంచి మడకు వెళ్తుండగా వారికి ఎదురుగా వస్తున్న మడక నుంచి పోత్కపల్లి కి వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొనగా తలకు, ఇతర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు అని తండ్రి రాజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

## కన్నుల పండువగా వేంకటేశ్వరస్వామి గరుఢసేవా మహోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గోవింద నామస్మరణ మార్మోగింది. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి గరుఢసేవా మహోత్సవం ఆదివారం కన్నులపండువగా సాగింది. బ్రహోత్సవాలలో భాగంగా ఆలయం నుండి భయల్దేరిన స్వామివారిని గరుఢసేవపై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామివారి గరుఢసేవా మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగహారతులు, కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గరుఢసేవ మహోత్సవం అనంతరం సోమవారం తెల్లవారిజామున స్వామివారి రథోత్సవం జరుగనుంది. బ్రహోత్సవాలు పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది. పెద్ద ఎత్తున భక్తులు, నాయకులు స్వామివారి గరుఢసేవా మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జోరు

– గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో హోరు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని మోర్రాయిపల్లె గ్రామంలో కాగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగించి, జై కాంగ్రెస్ నినాదంతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా పాలకుల వరుస వైఫల్యాలను ఎత్తి చూపుతూ దళితుడిని సిఎం చేయలేదని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదని, ఒక దశలో రైతులను వరి పంట వేయొద్దన్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేసి సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వంగ మోహన్ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కుమార్ యాదవ్, దొనుకుల కొండయ్య, బుగ్గ రమేష్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు తలారి నర్సింలు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఉచ్చిడి బాల్ రెడ్డి, రాజేశం, ఆకారం రాజేష్, బద్ది పడిగ మహేష్ రెడ్డి, హరీష్, రాజనర్సు, శంకర్, రైతులు, యువకులు, పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## ముస్తాబాద్‌లో బిజెపి నుంచి బిఆర్ఎస్‌కు నేతల వలసలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



కొద్ది రోజులో్ల ఎన్నికలు జరుగుతున్న తరుణంలో ముస్తాబాద్ మండలంలోని బిజెపి పార్టీ క్రియాశీలక నాయకులు బిఆర్ఎస్‌లోకి వలస వెళ్లడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. పోతుగల్ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ గౌడ్ తన అనుచరులతో కలిసి కెటిఆర్‌ను కలిసిట్లు సమాచారం. గత నాలుగు సంవత్సరాలుగా బిజెపి పార్టీలో క్రియాశీలకంగా పని చేసి మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి మండలంలో ఒక దశలో బిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బిజెపినే అనే స్థాయిలో పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు కార్యక్రమాలు చేపట్టిన మండల స్థాయి నాయకులు సిరిసిల్ల నియోజక వర్గంలో బిజెపి పార్టీ స్థానిక నాయకులకు కాకుండా స్థానికేతరులకు ఎమ్మెల్యే టికెట్ కేటాయిచడంతో నియోజక వర్గ నాయకులు అసహనానికి గురయ్యారని, అలాంటి సమయంలో క్రియాశీల నాయకులకు, కార్యకర్తలకు రాజకీయ పరంగా భవిష్యత్ భరోసా, ధైర్యం చెప్పే నాయకులు నియోజక వర్గ బిజెపి పార్టీలో కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తూ పార్టీకి పార్టీ పదవులకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో తన అనుచరులతో కెటిఆర్ సమక్షంలో పెద్ద ఎత్తున చేరనున్నట్లు సమాచారం.

## కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, కెటిఆర్ లక్ష మెజారిటీతో గెలవాలని

అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసిన బిఆర్ఎస్ యూత్ నాయకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.




తెలంగాణకు కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, కెటిఆర్ లక్ష మెజారిటీతో గెలవాలని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, సిరిసిల్ల నియోజక వర్గంలోని తంగళ్ళపల్లి మండలం బిఆర్ఎస్ యూత్ నాయకులు ఉడుతల తిరుపతి యాదవ్, బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బోళవేని ఎల్లం యాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ తాజుద్దీన్‌లు శనివారం గురువారం పౌర్ణమి సందర్భంగా అరుణాచలేశ్వర స్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ చేస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలవాలని దేవుని మొక్కుకున్నామని బిఆర్ఎస్ యూత్ నేతలు తెలిపారు.

## రామన్నపల్లెలో ఆరు గ్యారెంటీలపై హస్తం పార్టీ నేతల ముమ్మర ప్రచారం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామంలో కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారెంటీలపై గడప గడపకు తిరుగుతూ ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నాలుగు విడతలుగా రుణ మాఫీ చేస్తామని చెప్పి ఐదేళ్లు గడిచినప్పటికీ కూడా ఇంకా రుణ మాఫీ పూర్తి చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించడానికి ముందుకు వస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం తిరిగి రావాలంటే సామాన్యుడు కడుపు నిండా అన్నం తిన్నాలన్న, కంటి నిండా నిద్ర పోవాలన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వెల్లడించారు. ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, యూత్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్నం నాయకుడు కావాలా... పల్లె నాయకుడు కావాలా...

– చెక్కపల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో ఆది శ్రీనివాస

– కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ రైతులు

వేములవాడ, ప్రభాతవార్త.

పల్లె నాయకుడు కావాలా... పట్నం నాయకుడు కావాలా అని ప్రజలను ప్రశ్నిస్తూ చెక్కపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లికి చేరుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు డప్పు చప్పుళ్లతో గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల ఒరిగింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే వడ్లకు క్వింటాల్‌కు 2500 మద్ధతు ధర కల్పిస్తామని అన్నారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15000 పెట్టుబడి సహాయం అందజేస్తామని తెలిపారు. మ(ర్రి)పల్లి ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామని, గండి తెరిచి నేటికి పది సంవత్సరాలు అయిన నిర్మాణం చేయకపోవడం వారికి ఈ ప్రాంతంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కేవలం ఓట్ల కోసమే ఇక్కడి ప్రజలపై కపట ప్రేమ చూపించి, ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తారని మాట్లాడారు. మ(ర్రి)పల్లి ప్రాజెక్ట్ కట్టి ఉంటే అత్యధికంగా వేములవాడ రూరల్ మండల గ్రామాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందేదని, ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలంగా అయ్యి ఉండేదని అన్నారు. వేములవాడ పరిధిలో ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు చేయడం వల్ల రైతులకు నీరు విడుదల చేస్తారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఉన్న ఇచ్చారా అని ప్రశ్నించారు. ప్రతి



# వేములవాడ వార్త

## తంగళ్ళపల్లిలో చిరుత వరుస దాడులు

– భయాందోళనకు గురవుతున్న రైతులు, మండల ప్రజలు

– రామన్నపల్లెలో దుడ్డెపై దాడి చేసి చంపి తిన్న చిరుత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.





తంగళ్ళపల్లి మండలంలోని రామన్నపల్లె గ్రామానికి చెందిన జూపల్లి శ్రీనివాస్‌కు చెందిన పొలం వద్ద కట్టేసిన దూడపై చిరుత దాడి చేసి చంపి తింది. మండలంలో తరుచుగా చిరుత దాడులు చేయడంతో రైతులు, మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. చిరుత వరుస దాడులతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా చిరుత జాడను కనుక్కొని బంధించాలని రైతులు, మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## విలీన గ్రామాల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉంది

– గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

– బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ మున్సిపల్ విలీన గ్రామాల్లో ఉన్న సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉందని, గెలిచిన వెంటనే సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు అన్నారు. గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా ఆదివారం జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి వేములవాడ మున్సిపల్ విలీన గ్రామాలైన శాత్రాజుపల్లి 1, 2, 3 వార్డులతో పాటు నాంపల్లిలోని 5, 6వ వార్డుల్లో పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఆయా వార్డుల్లోకి వెళ్లిన చడ్మెడకు వార్డులోని మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో ఆయా వార్డు ప్రజలను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. విలీన గ్రామాల్లో ఉన్న ప్రజలకు ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, కుల సంఘాల భవనాలు, మహిళా సంఘాల భవనాలు అవసరం ఉందని, బిడి కార్మికుల పిఎఫ్ వంటి మహిళా సోదరీమణుల సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధులు తన దృష్టికి తీసుకు వచ్చారని, తన దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు సక్రమంగా రావాలంటే మళ్లీ ఒక్కసారి బిఆర ఎస్ పార్టీకి అధికారం ఇవ్వాలని, సిఎం కెసిఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు, ఎంపిపి బండ మల్లేశం, ఫ్యాక్స్ చైర్మన్లు తిరుపతి రెడ్డి, సల్మాన్ రెడ్డి, దేవ రావు, కౌన్సిలర్లు జయ సలీం, నిమ్మశెట్టి విజయ్, జడల లక్ష్మి శ్రీనివాస్, నీలం కల్యాణి శేఖర్, ఇప్పపూల అజయ్, సిరిగిరి రామచంద్రం, మారం కుమార్, కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, సువర్ణ మల్లేశం, ముస్లిం మైనారిటీ కమిటీ అధ్యక్షులు అక్రం తదితరులున్నారు.

ధర్మపురి వార్త

# బీఎస్పీ బహిరంగ సభను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీన జరుగబోయే భారీ బహిరంగను విజయవంతం చేయాలని చందుర్తి మండల బీఎస్పీ నాయకులు అన్నారు. ఈ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆదివారం చందుర్తిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వేములవాడ నియోజక వర్గంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఏ బిసిలకైనా బీఎస్పీ పార్టీ తప్పా మిగతా ఏ పార్టీ కూడా టికెట్ ఇవ్వలేదని అన్నారు. బిసిల యొక్క ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం కోసం డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గొప్ప నిర్ణయాన్ని తీసుకొని అత్యధిక జనాభా ఉన్న బిసిలకు 60 నుంచి 70 సీట్లు ఇవ్వాలనే కంకణాన్ని కట్టుకొని అదే మాట మీద నిలబడుతూ రెండు నియోజక వర్గాల్లో ఒకటి సిరిసిల్ల, రెండవది వేములవాడ నియోజక వర్గాల్లో బిసిలను ప్రకటిస్తున్నాడని అన్నారు. బిసిలు అన్ని వర్గాలు కూడా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకునే విధంగా సిరిసిల్లలో జరుగబోయే ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మునీందర్, జిల్లా కార్యదర్శి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రు నాయక్, చందుర్తి మండల అధ్యక్షుడు పసుల రవీందర్, ఉపాధ్యక్షులు బాబు, లింగంపల్లి శ్రీయాల్, నేరెళ్ల రాజేందర్, లింగంపల్లి బాబు, లింగంపల్లి చరణ్, లింగంపల్లి నిశాంత్, లింగంపల్లి మనోహర్, లింగంపల్లి పోచయ్య తదితరులున్నారు.

# పార్టీల తోరణాల తొలగింపు

చందుర్తి, ప్రభాతవార్త.



ఎన్నికల ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు మద్దతుగా చందుర్తి మండలంలో బండపల్లి, ఎన్గల్, మరిగడ్డ, మూడపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పార్టీ ప్రచార జెండాలను, తోరణాలను గ్రామ పంచాయతీ సిబ్బంది తొలగించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచార జెండాలను, తోరణాలను తొలగించారు.

# బిడి కార్మికుల పిఎఫ్ సమస్య పరిష్కారానికి నావంతు కృషి చేస్తా

### - బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గంలోని బిడి కార్మికులు, టేకేదార్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నియోజక వర్గంలోని టేకేదార్ల సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టేకేదార్లను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. బిడి కార్మికులు, టేకేదార్లు ఎదుర్కొంటున్న సమస్యలపై, పిఎఫ్, పెన్షన్ వంటి అంశాలపై ఒక కార్మికుడి కష్టాలు తెలిసిన వాడిగా తనకు సంపూర్ణ అవగాహన ఉందని, రాష్ట్రంలోని బిడి కార్మికులపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతున్న, బిడి కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నప్పటికీ, రాష్ట్రంలో మాత్రం సిఎం కెసిఆర్ నాయకత్వంలోప్రతి కార్మికురాలికి, టేకేదారుకు న్యాయం చేసేలా పిఎఫ్, పెన్షన్లు ఇస్తున్నామని, అక్కడక్కడా 2014 కటాఫ్ తేదీకి సంబంధించిన సమస్యలున్నాయని, వాటి పరిష్కారానికితనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన బిడి కార్మికులకు, టేకేదార్లకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గుర్తింపునకు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని, ఈ నాడు కార్మికుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామంటే అది కేవలం కెసిఆర్ చేసిన కృషి ఫలితమని అన్నారు. అనంతరం పలువురు టేకేదార్లు మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్దతు చల్మెడ లక్ష్మీనర్సింహ రావుకు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, టేకేదార్ల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల మైసయ్యతోపాటు నియోజక వర్గంలోని సుమారు 500 మంది టేకేదార్లు పాల్గొన్నారు.

# ఆర్మీ రాజుకు నంది పురస్కారం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఆర్మీ అధికారి పెరుక రాజు స్వర్ణ కంకణం, నంది పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు. రాజు తెలుగుతోపాటు వివిధ భాషల్లో కవిగా, రచయితగా అనువాదకుడిగా, గేయకుడిగా సాహిత్యంలో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన స్వర్ణ కంకణం అండ్ నంది పురస్కారం 2023ను శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ డాక్టర్ నందమూర్తి తారక రామారావు కల మందిరం హైదరాబాద్లో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నంది పురస్కారాన్ని అందుకున్నాడు. రాజు ఆంబుష్, పెట్రోలింగ్, మార్చింగ్, తుపాకుల మధ్య విరామం దొరికినప్పుడల్లా సాహితీ సాగు చేసే కూలి రైతు బిడ్డ వేలల్లో కవిత్వం, వందల్లో కథలు అనువాదాలు చేశాడు. ఇంత వరకు 13 సాహితీ సంపుటాలు వెలువరించాడు. రాజు దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో పంజాబ్లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన తన అవార్డును జవానులకు రాజు అంకితం చేశాడు. రాజు తన సుదీర్ఘ సాహితీ ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు జడ్జి మధుసూదన్, పారిశ్రామిక వేత్త రాజశేకర్ రెడ్డి, మంజుల గౌడ్, సంఘం సేవకురాలు, కళాకారులు, విశ్వ విద్యాలయ ప్రొఫెసర్లు, కళా సాంస్కృతిక అధ్యక్షులు డాక్టర్ రంజిత్, రమేష్ తేజ, సినీ నిర్మాత అలీ ఖాన్, విద్యా వేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజును చందుర్తి మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదికి మద్దతుగా ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్కు మద్దతుగా చందుర్తి మండలంలోని రాంరావుపల్లి, కట్ట లింగంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాల డిక్లరేషన్ను ఇంటింటా వివరించారు. రానున్న ఎన్నికల్లో స్థానికుడైన, బిసి బిడ్డ ఆది శ్రీనివాస్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్కు అజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అవారి మనోహర్, రమేష్, నాగిరెడ్డి, బీరయ్య తదితరులున్నారు.

# యైటింక్లయిన్కాలనీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా హరిహర నాయక్

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్కాలనీ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా బదావత్ హరిహర నాయక్ నియమితులయ్యారు. ఆదివారం డిసిసి అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ నియామకపు పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించి, అవకాశం కల్పించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్బాబుకు, రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్లకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెమిని గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, కాలనీ సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 15వ డివిజన్ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కాంగ్రెస్లో చేరిక



యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్కు చెందిన బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి స్వప్నలు కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మక్కాన్సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులయ్యే వారే స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రామగుండం నియోజక వర్గం అభివృద్ధి జరగాలంటే, కాంగ్రెస్తోనే సాధ్యమని, పేద ప్రజలకు అండగా నిలుస్తున్న తమకు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తమవంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో రామగుండం గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురడం ఖాయమని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

మంథని వార్త

# బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

### గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

### నియోజకవర్గం ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గెం

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నుండి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధును అధిక మెజార్టీతో గెలిపించుకోవటమే లక్ష్యంగా తాము కృషిచేస్తామని బిఆర్ఎస్ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు తన తల్లి పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వార ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాడని ఆయన చేసిన సేవా కార్యక్రమాలు అభివృద్ది కార్యక్రమాలు పుట్ట మధును గెలిపిస్తాయని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీ వీడితే కొంతమంది నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని తాను నోరు తెరిస్తే అందరి బాగోతాలు బయటపడుతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో మంథనిలో బిఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకలాంటిదన్నారు. తనకు నియోజకవర్గం



ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ఆయన నియోజకవర్గం ఇంఛార్జీ పుట్ట మధుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, నాయకులు తగరం శంకర్‌లాల్, జంజర్ల శేఖర్, కాసిపేట సాగర్, ప్రభాకర్, ఆసిఫ్‌ఖాన్, పీక మల్లయ్య,బండారు తిరుపతి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా రాజు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పెంచికల్‌పేట గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల రాజు నియమించినట్లు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈమేరకు ఆదివారం ఏఐసిసి కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామాక ప త్రాన్ని అందించారు. తనకు మండల ప్రధానకార్యదర్శిగా భాద్యతలు అప్పగించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు నియోజవర్గం అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్,మండలపార్టీ అధ్యక్షుడు వైనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ పథకాలతో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ

### - మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీగా వస్తుందని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని వినాయకుని దేవాలయంలో కాంగ్రెస్ ఆరుగ్యారెంటీ పథకాల కార్డులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపును ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని డిసెంబర్ 3న నియోజకవర్గంలో విజయోత్సవాలు జరుపుకోవటానికి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలలో మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్‌దర రూ. 500, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం లాంటి అనేక పథకాలను కా ంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తుందన్నారు. వీటితోపాటు రైతులకు రుణమాఫీ, పెట్టుసాయం పెంపు, ఉచితవిద్యుత్ లాంటి పథకాలను తీసుకవస్తుందని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబు గెలుపుకోసం సహకారించాలని కాంగెస్ పార్టీకి ఓటువేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని



ఎరుకలగూడెం, పద్మశాలివీధి, గాంధీచౌక్,తమ్మిచెరువుకట్ట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీ పతకాల కార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యుడు ఆకుల శ్రీనివాస్, లైశెట్టి రాజు, పోలు శివ, పెంటరి రాజు, పార్వతి కిరణ్‌పటేల్, ఆరిఫ్, కూర కోటేష్, అంకూస్, ఒల్లాల నాగరాజు, డిసిసి మహిళా కార్యదర్శి ఆయేషా ఫాతిమా మాజీ వార్డు సభ్యులు ఎల్లంకి రాధిక, లైశెట్టి రజిత, మార్కొక నిహారిక, మాజీ ఎంపిటిసిలు పోలు రజిత, నామని సుగుణ, ముస్కుల కరుణశ్రీ సురేందర్‌రెడ్డి, హుస్సేనిబీ, కూర విజయ కోటేష్, మిరియాల విజయ, మాదేసి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కారుకు రాజీనామా చేసి హస్తం గూటికి చేరుతున్న సతీష్‌బాబు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్‌బాబు బిఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజనామా చేస్తున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వక శంశాలకు ప్రధాన్యత ఇవ్వడంతో అసంత్రుప్తితో రాజనామా చేస్తున్నానన్నారు. రెండుసార్లు దాసరి మనోహర్‌రెడ్డి గెలువు కృషి చేసి నా



పార్టీ గుర్తించలేదని కేసీఆర్ వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానన్న హామీ నెరవేర్చనందుకు పార్టీలో కొనసాగలేక పోతున్నాను అన్నారు. ఎలిగేడు వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరి చింతకుంట విజయరమణారావు గెలుపుకు కృషి చేస్తానన్నారు.

# బిజెపిలో చేరిన చల్లా నారాయణరెడ్డి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని కాటారం సింగిల్‌విండో చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో బిజెపి కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో అతని అనుచరులతో కలసి బిజెపి పార్టీలో చేరారు. ఈమేరకు కిషన్‌రెడ్డి చల్లా నారాయణరెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చల్లా నారాయణరెడ్డి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశించగా టికెట్ రాకపోవటంతో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. కాగా బిజెపి పెద్దలతో మాట్లాడిన అనంతరం ఆయన బిజెపి పార్టీలో చేరాడు, బిజెపి పార్టీనుండి టికెట్ ఆశించిన చల్లా నారాయణరెడ్డి బిజెపిలో చేరటంతో మంథని టికెట్ చందుపట్ల సునిల్‌రెడ్డి, చల్లానారాయణరెడ్డి మధ్యలో ఎవరికి వస్తుందో వేచిచూడాలి.

# వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిక

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని రాజగృహాలో జరిగిన కార్యక్రమంలో వీరికి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణంలోని పోచమ్మవాడకు చెందిన 20మంది యువకులతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాకు చెందిన ప్రతిపక్షపార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు నియోజకవర్గంలోని పేదలకు చేస్తున్న సేవాకార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన అన్నారు. మంథనిలో గులాబీ జెండా ఎగిరే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిజెపికి రాజనామా చేసిన మామిడాల

ఎలిగేడు,ప్రభాతవార్త :

బిజెపి ఎలిగేడు మండల అధ్యక్షుడిగా ఉన్న మామిడాల రమేష్ బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన వ్యక్తిగత పనుల్లో బిజీ ఉండడం వల్ల పార్టీకి సమయం కేటాయించక పోవడంతో రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# గడప గడపకు బిఆర్ఎస్ పథకాలు ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని నంచర్ల గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు బిఆర్ఎస్ పథకాలను ప్రచారం చేశారు. అభివృద్దిని చూసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆమలు చేస్తున్న పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో



నాయకులు గోలి సురేందర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, రాజు అంజనేయులు, బండి వెంకన్న, నామ సురేందర్ రావు, తాటిపాముల రాజు, గండ్ర ప్రవీణ్ రావు, ఆదినవేని తిరుపతి, కుంటాల శ్రీనివాస్, సురేష్, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామార్శించిన శ్రీధర్‌బాబు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన దాసరి పోచం కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పరామార్శించారు. ఈ సందర్భంగా పోచం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి అండగా ఉంటానని తెలిపారు. ఆయన వెంట కమాన్‌పూర్ సింగిల్‌విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతియాదవ్, రంగు సత్యనారాయణ, లల్లూ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చేతిలో ఆయుధం సి విజిల్ యాప్

**- ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు చేయవచ్చు**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఒక్క పౌరుడు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదివారం తెలిపారు.ఓటర్లను మభ్యపెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు,మద్యం,ఇతర వస్తువులను పంపిణీ చేయడం,ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ పోటోలు,లైవ్ వీడియోలను సి విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు.సి విజిల్ యాప్ ద్వారా అందిన పిర్యాదులపై వంద నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని,లైవ్ పోటోలు,వీడియోలను తీసేటప్పుడు అప్లోడ్ చేసే సమయంలో జిపియస్ ఆన్‌లో ఉంచాలని,జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా ఆటోమేటిగ్‌గా లోకేషన్ నమోదు అవుతుందని తెలిపారు. సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత ప్రసంగాలు చేసిన పార్టీల అభ్యర్థులు పంపిణీ చేసే డబ్బులు,మద్యం,బహుమతులు లాంటి వివరాలను,అనుమతి లేకుండా నిర్వహించే ర్యాలీలు,ప్రచార వాహనాలు,ఇతరత్ర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు,వీడియోలు సి విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు.ముఖ్యంగా సి విజిల్ యాప్‌ను యువత ఉపయోగించి ఎన్నికల్లో జరిగే అక్రమాలను ఉల్లంఘనలను ఎన్నికల అధికారులు దృష్టికి తీసుకుని రావాలని తెలిపారు.ఈ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో 24 గంటలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో సి విజిల్ యాప్ పిర్యాదులపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందని పిర్యాదు చేసిన వారి పేర్లను సెల్ నంబర్,తదితర వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.సి విజిల్ యాప్‌ను తమ పోన్‌లలో ప్లే స్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని తమ చుట్టు ప్రక్కల జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలను అప్లోడ్ చేయాలని,సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి వంద నిమిషాల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.జగిత్యాల జిల్లా పరిదిలోని కోరుట్ల,జగిత్యాల ధర్మపురి నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు 109 పిర్యాదులు అందాయని,అట్టి వారిపై ఆయా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

# వీడిన గ్రహణం... తెరుచుకున్న రాజన్న ఆలయం





**వేములవాడ, ప్రభాతవార్త:** రాహు గ్రస్త చంద్రగహణం వీడింది. ఆదివారం ఉదయం 6గంటలకు రాజన్న ఆలయం తెరుచుకుంది. సంప్రోక్షణ ఆలయ శుద్ధి పుణ్యా వచనం ప్రాతక్కాల పూజ మంగళ వాయిద్యాల తరువాత ప్రత్యేక పూజల అనంతరం ఆలయంలోకి ఉదయం ఆరు గంటల తర్వాత భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. గ్రహణం వేయడంతో స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీతో క్యూలైన్‌ల ద్వారా స్వామివారి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రాష్ట్రంలో చేపడుతున్న అభువృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులే

**- ఎంపీ అర్వింద్**



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభువృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే చేపడుతున్నారని ఇందూర్ ఎంపీ, బీజేపీ కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి బూత్ కమిటి సమూవేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కోరుట్ల నియోజకవర్గంలో కమలం గుర్తు అందరికి గుర్తుండేలా ప్రతీ కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలో బీసీలు 60శాతం ఉన్నారని, బీసీ అభ్యర్థిని గెలిపించి చూపాలని సీఎం కేసీఆర్ అనడం.. బీజేపీ బీసీ అభ్యర్థుల గెలుపుకు సూచన అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ ఓటమి భయంతో బీజేపీలో చేరాలనుకునే నాయాకుల ఇళ్లలో గంటల తరబడి కూర్చోని, వారి చేరికలను ఆపడం హస్యాస్పదం అన్నారు. కరోన సమయంలో లాక్ డౌన్ పెట్టినపుడు ఏ ఇతర పార్టీల నాయకులు రోడ్లపై కనబడలేదని, కేవలం బీజేపీ కార్యకర్తలే ప్రజలకు సేవలు అందించారన్నారు. ధరణి ఆప్‌తో వేల కోట్ల రూపాయల భూములను రాష్ట్ర ప్రభుత్వం మూయం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయలలేదన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని మున్సి పల్ పరిదిలో ఇళ్ళ నిర్మాణానికి కమీషన్లు దండు కుంటున్నారన్నారు. ఆర్మూర్ నుండి మంచిర్యాల వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ చేపట్టడానికి కేంద్రం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్ర ఖజానాతో నిర్మించిన చెక్‌డ్యాంలు కుంగుతున్నాయని, పనుల్లో క్వాలిటీ లేదన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలనను రూపుమాపడానికి రానున్న ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురబి నవీన్‌రావు, జెఎన్.వెంకట్‌సునీత సాంబారి ప్రభాకర్, పార్లమెంట్ కన్వీనర్ దశరథరెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కోరుట్ల మండల అధ్యక్షుడు పంచిరి విజయ్, యూసుఫ్‌నగర్ గ్రామ సర్పంచ్ గుగ్గిల్ల తుకారాంగౌడ్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జరగబోయే ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి

**- ధర్మంగా ఎన్నికలను ఎదుర్కోలిన బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు**

**- బీజెపిని ఎదుర్కొవడానికి ఏకమవుతున్న అధర్మ పార్టీలు**

**- కరీంనగర్ అసెంబ్లీలో కాషాయ జెండగా ఎగురవేద్దాం**

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్**





**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** జరగబోయే ఎన్నికలు ధర్మానికి అధర్మానికని, కరీంనగర్ అసెంబ్లీలో బీజేపీ ఒంటరిగా ధర్మబద్ధంగా పోటీ చేస్తుంటే, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు బీజేపీ ఎదుర్కోవడానికి అధర్మ కలయికతో వస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్స్‌లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బూత్, శక్తి కేంద్రాల బాధ్యుతుల తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని, రాబోయే 30 రోజులు పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలన్నారు. ముఖ్యంగా కరీంనగర్ అసెంబ్లీ పరిధిలోని ఇంటింటికి బీజేపీని విస్తృతంగా తీసుకువెళ్లాలని అన్నారు. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పోలింగ్ బూత్ బాధ్యులు శక్తి కేంద్ర ఇన్చార్జులు సమిష్టి కృషి చేసి, కరీంనగర్‌లో కాషాయ జెండా ఎగరవేయాలన్నారు. కరీంనగర్ పరిధిలోని 36, 48వ డివిజన్, రాంపూర్ ప్రాంతాల నుండి పలువురు యువకులతో పాటు టిడిపి సీనియర్ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్‌లు ఆదివారం కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆయా ప్రాంతాల నుండి వచ్చిన యువకులు నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి, ఇన్చార్జీ మీసాల చంద్రయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి విటల్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, మాజీ మేయర్ డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు, మాజీ డిప్యూటీ మేయర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల రమేష్, కోమల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం పట్టణ వ్యాపారస్తులు ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల ఈశ్వర్



**ధర్మారం,ప్రభాతవార్త :** ధర్మారం మండలంలో గౌతమ బుద్ద ఫంక్షన్‌హాల్‌లో అన్ని వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం పరిధిలోని ధర్మారం పట్టణ వ్యాపారస్తుల సంఘం బిఆర్ఎస్ అభ్యర్థి,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఆదివారం ధర్మారంలో ప్రముఖ వ్యాపార వేత్త జైన రాజమౌళి గుప్తా అధ్యక్షతన నిర్వహించిన పట్టణ వ్యాపారస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో ధర్మారం జెడ్పిటిసి పద్మావతి బలరాంరెడ్డి,ఎంపిసి ధర్మారం కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి,సర్పంచ్ పూస్కూరి జితేంధర్‌రావు, పూస్కూరి రామారావు,కిరాణం షాప్ ఆయిల్ మార్చేంట్స్ ఐరన్ షాప్ స్వర్ణకారుల సంఘం,వస్త్ర దుకాణాలు, నాయిబ్రాహ్మణ సంఘం, టైలర్స్, హోటల్స్, ఫెస్టీ సైడ్స్, రైస్‌మిల్లర్స్, మెకానిక్ అసోసియేషన్, ఎలక్ట్రానిక్ అసోసియేషన్ ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రైతుబంధు సభ్యులు పాల్గొన్నారు.

# ఫేస్‌బుక్ హ్యాక్ చేయడానికి విఫలయత్నం

**- సోషల్ మీడియాలో అభ్యంతరకర ప్రచారం**

**- ఎన్నికల కమీషన్, పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రముఖ రాజకీయ పార్టీల నేతల మధ్య విద్వేశాలు పెరిగిపోతున్నట్లు కనిపిస్తుంది. ఈ మేరకు ఇరు పార్టీల నేతల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం కారణం కావచ్చు అనిపిస్తుంది. ఆదివారం నాడు రామగుండం ఎమ్మెల్యే, అధికార బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ విలేకరుల సమావేశంలో ఒక పిడుగు లాంటి వాస్తవాలను బయట పెట్టారు. తనపై సంబంధం లేని అంశాలను సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎన్నికల కమీషన్‌కు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధం అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే ఎమ్మెల్యే వ్యక్తిగత ఫేస్‌బుక్‌ను కూడా హ్యాక్ చేయడానికి విఫలయత్నం చేశారని, ఈ సంఘటనలపై పోలీసు అధికారులకు, ఎన్నికల కమీషన్ అధికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధమైనట్లు తెలిపారు. ఫేస్ బుక్ హ్యాక్ చేయడం అంటే సైబర్ నేరంగా పరిగణిస్తూ రామగుండం సిపి కార్యాలయంలో ఫిర్యాదు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఏది ఏమైనా గతంలో జరిగిన అనేక ఎన్నికలలో ఏనాడూ ఇంత తీవ్ర మైన ప్రతిష్టాత్మకంగా ఏనాడూ ఏ నాయకులు ఇలా స్పందించిన ఉధంతాలు జరగలేదని తెలుస్తోంది. రాజకీయ నాయకులు అధికారం కోసం ప్రజా తీర్పు కోసం ప్రజల ముందుకు వచ్చి ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలి. అలాంటి అవసరం కూడా శాంతియుత వాతావరణం కోసం అందరూ కొన్ని నియమ, నిబంధనలు పాటించాలని కూడా పలువురు ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులను కోరుతున్నారు. కాగా ఈ విషయాన్ని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించగా, ఈ విషయంపై ఎలాంటి ఫిర్యాదు తమకు ఇప్పటి వరకు రాలేదని స్పష్టం చేశారు.